నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 21 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

గజ్వేల్‌లో అన్ని సామాజిక వర్గాలు సీఎం విజయానికి కృషి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలు ముఖ్యమంత్రి కేసీఆర్ విజయానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం దాచారం గ్రామ ముదిరాజ్ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి.. మంత్రికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజక వర్గంలో అన్ని సామాజిక వర్గాలకు ముఖ్య మంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. సుమారు దశాబ్ది కాలంలో నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఉమ్మడి ఏడు మండలాలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందున్నాయన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు నిమ్మ రమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు నిమ్మ అంజనేయులు తదితరులు ఉన్నారు.

రేషన్ పంపిణీ ఈ-కేవైసీ తుదిగడువు పొడగించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రేషన్ పంపిణీలో ఈ-కేవైసీ తుది గడువును పొడగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈ మేరకు పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏవో పరమేశ్వర్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో ఈనెల చివరి వరకు ఈ-కేవైసీ చేసుకోవాలని చెబుతున్నారని.. అయితే కుటుంబంలోని పిల్లలు చదువుల కోసం ఇతర చోట్ల ఉంటున్నా రని దీంతో జిల్లాలో ఈకేవైసీ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. అలాంటిది ఇంకా 10 రోజులే గడువు పెట్టడంతో లబ్ధిదారులందరికీ ఈ కేవైసీ చేసుకోవడం సాధ్యం కాదన్నారు. ఆన్లైన్లో కూడా ఇబ్బందులు వస్తాయన్నారు. కాబట్టి చివరి తేదీని పొడగించాలన్నారు. ఈ కేవైసీ చేసుకోకపోతే వచ్చేనెల నుండి రేషన్‌బియ్యం నిలుపుదల చేస్తామనడం సరికాదన్నారు. ఈ-కేవైసీతో సంబంధం లేకుండా ఈనెల రేషన్‌బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి నాయకులుఅశోక్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీటీసీలకు నిధులు, విధులివ్వాలి

ఎంపీటీసీల వ్యవస్థపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సభ బహిష్కరణ

నిధులు ఇప్పించాలని ఎంపీపీ కాళ్ళు మొక్కిన ఎంపీటీసీ

నవతెలంగాణ-కొండపాక

'ఎంపీటీసీలుగా ఎన్నికయ్యాం.. నాలుగేండ్లు గడిచింది.. ఒక్క పని చేయలేదు. నిధులు లేవు విధులు లేవు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాము. మా వ్యవస్థ పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. నిధులు, విధులు లేని మేమెందుకు సభలో ఉండాలి' అంటూ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. కొండపాక మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అధ్యక్షతన బుధవారం ప్రారంభమైంది. సభ ప్రారంభంలోనే సభ్యులంతా ముక్తకంఠంతో తమకు ఇవ్వాల్సిన నిధులు విధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పటివరకు వాటి అమలుకు నోచుకోలేదన్నారు. నిధులు విధులు ఇస్తారా ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. 15 రోజుల్లో ఇవ్వకపోతే రాజీనామాలకు సైతం సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గ్రామాల్లో ఏ పని చేయకుండా ప్రజల వద్ద తిరగలేక పోతున్నామని వాపోయారు. నిధులు ఇప్పించాలని ప్రాధేయ పడుతూ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా.. ఎంపీపీ సుగుణ దుర్గయ్యల కాళ్ళ మొక్కాడు. నిధులు విధులు ఇవ్వకపోతే ఎంపీటీసీల వ్యవస్థని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలోకి రమ్మని ఎంత చెప్పినప్పటికీ సభను బహిష్కరించి సభ్యులు వెళ్లిపోయారు. దాంతో ఏమి చేయలేక సభను నిర్వహిం చలేదు. ఎంపీటీసీ సభ్యులు బాలాజీ, హరిత సంతోష్ రెడ్డి, ఆంజనే యులు, అనసూయ కనక రాములు, భూములు గౌడ్, ఆరుట్ల లక్ష్మి కనకయ్య బాలాజీ కో ఆప్షన్ సభ్యులు అజీముద్దీన్ తదితరులున్నారు.

సేంద్రీయ సేద్యం ఆరోగ్యానికి ఎంతోమేలు



నవతెలంగాణ-జోగిపేట

సేంద్రీయ సేద్యంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వ్యవసాయ సంచాలకులు అరుణ అన్నారు. మండలంలోని అన్నాసాగర్ గ్రామంలోని మోగి లిగారి మల్లేశం అనే రైతు గత మూడేండ్ల నుంచి సన్నరకం వరి పంటలో భాగం గా 1.10 ఎకరాలను సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్నాడు. కాగా ఈ సాగులో భాగంగా జీవామృతం తయారీ విధానాన్ని బుధవారం వెల్లడించారు. కార్యక్ర మం లో మండల వ్యవసాయ అధికారి విజయరత్న, వ్యవసాయ విస్తారణ అదికారి ని అనిత, విస్తరణ అధికారి శ్రీనివాస్, సర్పంచ్ పోచయ్య, రైతు మల్లేశం పాల్గొన్నారు.

జీవామృతం తయారీ విధానం..

పప్పు దినుసుల పిండి-2 కిలోలు, బెల్లం-2 కిలోలు, గట్టు మట్టి-గుప్పెడు. మొదట డ్రమ్ములో 200 లీటర్ల (సుమారుగా 15 బిందెలు) నీటిని తీసుకొని దానిలో 10 లీటర్ల ఆవుమూత్రం తీసుకోవాలి. 10 కేజీల ఆవు పేడను డ్రములో కలుపుకోవాలి. 2కేజీలు పప్పుదినుసుల పిండిని కలుపుకోవాలి. 2 కేజీల బెల్లం వీటితో పాటు కలుపుకోవాలి. గట్టుమట్టిని గుప్పెడు కలుపుకోవాలి. ఈ అన్ని కలుపుకున్న మిశ్రమాన్ని కర్రతో బాగా కలిసే వరకు బాగా కలుపుకోవాలి. దీన్ని నాలుగు రోజులు మురగనివ్వాలి. దీనిని నాలుగు రోజులు రోజుకు మూడుసార్లు ఉదయం, మధ్యానం, సాయంత్రం కర్రతో కలుపుకోవాలి. నాలుగు రోజులు మురిగిన తర్వాత పంటకు వాడుకోవచ్చు. ఈ విధంగా చేయటం వలన లాభాలు పంటకు బలాన్నిస్తుంది. దీనిని తయారు చేయుటప్పుడు ముందు జాగ్రత్త చర్యలుగా ఆరోగ్యకరమయిన దేశీయ ఆవు పేడ, ఆవు మూత్రం తీసుకో వాలి. దీనిలో ఏమియు కలుపకూడదు. ఈ విధంగానే వాడుకోవాలి. మనం పంటకు నీరు పెట్టె కాల్వ దగ్గర లేదా పంటలో దీనిని పోసుకోవాలి. ఈ విధంగా తయారు చేసుకున్న మిశ్రమం ఒక ఎకరాకు పనిచేస్తుంది.

జీవామృతం ఉపయోగాలు :

చల్లిన భూమిలో వానపాములు చైతన్యవంతమై అన్ని రకాల పోషకాలను పంటలకు అందించేందుకు నిరంతరం శ్రమిస్తాయి. జీవనద్రవ్యంతో కూడిన భూసారాన్ని పరిరక్షించుకోవడం అవసరం. మెట్ట పొలాల్లో ఆచ్ఛాదనకు గడ్డి లేకపోతే, భూమిని పైపైన దుక్కి చేసి మట్టి పెళ్లలతో ఆచ్ఛాదన కల్పించవచ్చు. ప్రకృతి వ్యవసాయంలో ఎటువంటి ఎరువూ వేయనక్కర లేదు. దేశీ లేదా నాటు ఆవుపేడ, మూత్రంతో తయారైన 'జీవామృతం'లో కోటానుకోట్ల సూక్ష్మజీవులు ఉంటాయి. ద్రవ జీవామృతం పంటకు బలాన్ని ఇస్తుంది. ఈ జీవామృతమును ద్రవ, ఘన రూపాలలో తయారు చేసుకోవచ్చు.



దామోదర్ హయాంలోనే అభివృద్ధి పనులు..

నవతెలంగాణ-వట్‌పల్లి

ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే నేడు కనిపిస్తున్నాయని వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖాదీరాబాద్ మజీ సర్పంచ్ రమేష్ జోషి అన్నారు.. పార్టీ మండల కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌ఆర్‌ఐఈజీఎస్ నిధులతో ఆయా గ్రామాల్లోని కాలనీల్లో వేసిన సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదన్నారు. మున్నాళ్లకే కొన్ని గ్రామాల్లో పగుళ్లు ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు పట్టించుకోవడం లేదన్నారు. వట్‌పల్లి నుంచి దుద్యాలవరకు వేసిన బీటీరోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపట్టారన్నారు. వట్‌పల్లి శివారులో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని.. అయితే ఈ రోడ్డు కంటే ముందుగానే ప్రయాణికులు తిరిగిందుకు బైపాస్ మట్టి రోడ్డు నిర్మించి.. అనంతరం పనులు చేపట్టాలని, అలా కాకుండా సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతో వాహనదారులు రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపంపై క్వాలిటీ కంట్రోల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఎన్‌ఆర్‌ఐఈజీఎస్ నిధులతోనే పనులను చేపడుతున్నారు తప్పా.. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు ఏ మాత్రం లేవన్నారు. సొమ్ము కేంద్రానిది అయితే సోకు మాత్రం రాష్ట్రాన్నిదని ఎద్దేవా చేశారు. అల్లాదుర్గం ఐబి నుంచి గంగువార్ బీదర్ జహీరాబాద్ వెళ్లే రహదారి మహీబత్‌పూర్ వరకు రోడ్డు గుంతల మయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని.. ఏండ్లు గడుస్తున్న మరమ్మతులు చేపట్టడంలో శ్రద్ధ కనపరచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దేవనూరు మాజీ ఎంపీటీసీ విట్టల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, వట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, గోపాల్ రెడ్డి, సురేష్, గాండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి అమానుషం..

జర్నలిస్టు వీరేంద్రపై అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ రెడ్డి దాడి చేయడం అమానుషం అని రమేష్ జోషి అన్నారు. ఎంపీపీపై కేసు నమోదు చేసి 24 గంటలు గడిచినా.. అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. జర్నలిస్ట్‌పై దాడి చేసిన ఎంపీపీని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఖాజా, దిగంబరావ్, అశోక్ గౌడ్, గోపాల్ రెడ్డి, సురేష్ ఉన్నారు.

మండుటెండలో చంటిపిల్లలతో

కలెక్టరేట్ల ముట్టడి



- అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వ నిర్బందం ఆపాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- చావో.. బతుకో తేల్చుకుంటాం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేమల్లికార్జున్
- ప్రభుత్వం స్పందించకుంటే మరింత ఉధృతం చేస్తాం
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి
- పదోరోజు సమ్మెలో భాగంగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టరేట్‌ల ముట్టడి



నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్, సిద్దిపేటకలెక్టరేట్

అంగన్వాడీల ఆందోళన ఉగ్రరూపం దాల్చింది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె పదో రోజు పోలీసు నిర్బంధాల మధ్య కొనసాగింది. సమ్మెలో భాగంగా బుధవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టరేట్ల ముట్టడికి అంగన్వాడీలు ప్రయతి ్నంచగా.. పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్‌లు, తాళ్లు అడ్డం పెట్టారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

సంగారెడ్డిలోని పీఎస్‌ఆర్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట మండు టెండలో రెండు గంటల పాటు బైటాయించి.. పెద్ద ఎత్తున నినాదాలతో హెూరెత్తించారు.

మెదక్‌లో అంగన్వాడీల బట్టలను చూసి పోలీసులు సమ్మెకు వెళ్లనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇది గమనించిన కొందరు పోలీసుల చెర నుంచి తప్పించుకునేందుకు యూనిఫాంకు బదులు అప్పటికప్పుడు కొత్త చీరలను కొనుగోలు చేసి ధరించి పోరాట స్ఫూర్తితో సమ్మెలో పాల్గొన్నారు. మండుటెండలో చంటి పిల్లలను ఎత్తుకొని కొందరు, అనారోగ్య పరిస్థితులను లెక్కచేయక కొందరు అంగన్వాడీలు నిరసనలో పాల్గొని తమ గళం విప్పారు. కలెక్టరేట్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన అంగన్వాడీలను తాడులను అడ్డుపెట్టి అడ్డుకున్నారు. ఒక దశలో అరెస్టులకు రంగం సిద్ధం చేసిన పోలీసులు డీసీఎంలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేశారు. ముందుకు తోసుకుంటూ వెళ్లేందుకు ప్రయత్నించిన అంగన్వాడీలను, సీఐటీయూ నాయకులను డీఎస్పీ ఫణీందర్, పోలీసులు నచ్చజెప్పారు. సీఐటీయూ నాయకుల కోరిక మేరకు కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు అనుమతి ఇచ్చి, అక్కడి నుంచి ఆరుగురు అంగన్వాడీ సంఘం నాయకులకు కలెక్టర్‌ను కలిసే అవకాశం కల్పించారు.

సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్ వద్ద యూనియన్ నాయకులకు పోలీసు లకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. బారికేడ్‌లను గెంటేసి కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోవడానికి ఆందోళనకారులు ప్రయత్నించారు.

సమ్మెపై ప్రభుత్వ నిర్బందం ఆపాలి..

-సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె పైన ప్రభుత్వ నిర్బంధాన్ని తక్షణమే ఆపాలని.. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు స్పష్టం చేశారు. అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారంఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుక్కా రాములు హాజరై మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ప్రకారం గ్రాటివిటీ పెన్షన్ ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ. ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్నారన్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నదన్నారు. నిర్బందాలకు పాల్పడుతున్నదన్నారు. ప్రభుత్వం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసి నిర్బంధం విధించినా.. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె ఆగబోదన్నారు. 1926 చట్ట ప్రకారం 14 రోజుల ముందే ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి.. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, శాంతియుతంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ఉపయోగించడం సరికాదన్నారు. అంగన్వాడి కేంద్రాల తాళాలను పగులగొట్టి సమ్మెను విచ్చినం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రయత్నాలను మానుకుని.. అంగన్వాడీల సమస్యలు పరిష్క రించాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేశం, జీ. సాయిలు మాట్లాడుతూ.. ప్రజా సేవ చేస్తావ ని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులు నెల జీతాలు పెంచుకుంటున్నారని.. ఐదేండ్ల తర్వాత జీవితాంతం పెన్షన్ తీసుకుంటున్నారన్నారు. కానీ గత 40 ఏండ్ల నుంచి సేవలు చేస్తున్న అంగన్వాడీలకు జీతాలు మాత్రం పెంచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.రాజయ్య, నరసింహ రెడ్డి, యాదగిరి, ప్రవీణ్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, బాబురావు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగ, నాయకులు ఏసు మని, జము, కల్పన, నాగేశ్వరి, భ్రమరాంబ, సంగీత, విజయ, గౌరమ్మ, ఇందిరా, షేక్‌మ్మ అంగన్వాడి ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చావో.. బతుకో తేల్చుకుంటాం..

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్

అంగన్వాడీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు చిత్తశుద్ధి, సోయి లేకుండా పోయిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం మండిపడ్డారు. తమ హక్కుల సాధన కోసం సమ్మెకు వస్తున్న అంగన్వాడీలను గుర్తించి పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకోవడం హేయమైన చర్య అని వ్యాఖ్యానించారు. అంగన్వాడీ బట్టలను చూసి పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడి వర్కర్ పేరును టీచర్స్‌గా మార్చారన్నారు. కానీ టీచర్లతో సమానంగా వేతనాలు ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు అంగన్వాడి గ్రావిటీ చెల్లించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఇచ్చే డబ్బులు రూ. 250 నుండి రూ.2 వేల వరకు పెంచాలన్నారు. ఉద్యోగులకు మట్టి ఖర్చు లు 50 వేలు చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి, మెనూ చార్జీలు పిల్లలకు1.15 పైసలు నుండి 05 రూపాయల వరకు గర్భిణీ బాలింతలకు రూ. 2.40 పైసల నుండి రూ. 10 వరకు పెంచాలన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలన్నారు. సెంటర్లకు మెయిన్ సెంటర్ లుగా గుర్తిస్తూ ప్రకటించి, సరుకులను వెంటనే జారీ చేయాలన్నారు. ం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగుల పోరాటాన్ని అన్ని ట్రేడ్ యూనియన్ల కార్మిక సంఘాల పోరాటంగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 24న అంగన్వాడీల పోరాటాలకు అన్ని కార్మిక వర్గాలు మద్దతుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.బసవరాజ్, జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి, కే.నాగరాజు, బాల మణి, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, నాయకులు రాజ్యలక్ష్మి, మంజుల, విజయలక్ష్మి, విజయ మ్మ, మంజుల, అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే మరింత ఉధృతం..

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడిలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి టీచర్స్ అని ముద్దు పేరు పెట్టారే తప్ప పేస్కేలు, ఉద్యోగ భద్రత, తదితర అంశాలను విస్మరించారన్నారు. కేవలం టీచర్ అనే తోక తలిగించి అంగన్వాడీ టీచర్లతో అనేక పనులు చేసుకుంటూ వెట్టిచాకిరి గురి చేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, జిల్లా కోశాధికారి భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్య దర్శి పద్మ, జిల్లా అధ్యక్షు రాలు లక్ష్మి, యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ, యూనియన్ నాయకులు కళావతి, లక్ష్మి, శారద, అనిత మాధవి, వసంత, శ్యామల, వీణ, సురేఖ, రామ, భూలక్ష్మి నాగరాణి, విజయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.





భారత్‌ను సూపర్ పవర్‌గా మార్చేందుకు సిద్ధం కండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతదేశాన్ని సూపర్ పవర్‌గా మార్చడానికి యువత వారి శక్తియుక్తులను ఉపయోగించడానికి ముందుకు రావాలని పంజాబ్ మొహాలిలోని నైపర్ ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ మాజీ డీన్, ప్రొఫెసర్ సరంజిత్ సింగ్ పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'పర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్డ్ కెరీర్ ఇన్ ఫార్మా సెక్టార్' అనే అంశం పై బుధవారం నిర్వహించిన ఒకరోజు సెమినార్‌లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించా ల్సిన ఆవశ్యకత, మూస ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా ఉండడం గురించి ఈ సందర్భంగా వివరించారు. ఉన్నత జీవితానికి బాటలువేసే పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణలతో పాటు, సెంటిఫిక్ కెరీర్లను ఎంచుకోవాలని సూచించారు. విశ్వ వ్యాప్తంగా ఫార్మాస్యూటికల్ ఉద్యోగాలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. విద్యార్థులు తమ కెరీర్లో రాణించేందుకు మంచి భావ ప్రకటనా నైపుణ్యాలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తమ వినూత్న ఆలోచనలకు రూపునిచ్చి వ్యవస్థాపకులుగా ఎదగాలని ఉద్బోధించారు. ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడో మాత్ర (టాబ్లెట్) భారత్‌దే అని గర్వంగా చెబుతూ, ఫార్మా, ఆర్యోగానికి సంబంధించిన భవిష్య సాంకేతికతలలో ప్రతి మూడో నిపుణుడు కూడా భారతదేశానికి చెందినవారే ఉంటారని అంచనా వేశారు. విద్యార్థులు స్టార్టప్ సంస్కృతిని అలవరచుకోవాలని, పరిశ్రమలోని ప్రత్యేక అవకాశాలను అన్వేషించాలని డాక్టర్ సరంజిత్ సూచించారు. ప్రస్తుతం నయం చేయలేని వ్యాధులను నివారించడానికి, లేదా నయం చేయడానికి కొత్త ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఉన్న సవాళ్లను వివరించారు. ఔషధ పరిశోధన, అభివృద్ధిలో కృత్రిమ మేధ కీలక భూమిక పోషిస్తోందని, ఇది కొత్త ఔషధ లక్ష్యాలను గుర్తించడం, ధృవీకరించడం, భద్రత, సమర్థత అంచనాలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని ప్రొఫెసర్ సరంజిత్ పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన జవాబులిచ్చారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.హెమా వందన సమర్పణతో ఈ సెమినార్ ముగిసింది.

నవోదయ విద్యాలయంలో కళా ఉత్సవం

- నేటి నుంచి రెండ్రోజుల పాటు ఉత్సవాలు
- ముఖ్య అతిధులుగా మెదక్ ఎమ్మెల్సీ, ప్రముఖ కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, నవోదయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ బిజిత్ బెహారా



నవతెలంగాణ-వర్గల్

నవోదయ విద్యాలయ విద్యార్థుల్లో ఉన్న కళా నైపుణ్యం గుర్తించేందుకు మండలంలోని నవోదయ విద్యాలయంలో నేటి నుంచి రెండ్రోజుల పాటు 2023-2024 కళా ఉత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నవోదయ విద్యాలయ విద్యార్థులు పాల్గొంటారు. ఈ ఉత్సవం ప్రారంభోత్సవానికి మెదక్ ఎమ్మెల్సీ, ప్రముఖ కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, నవోదయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ బిజిత్ బెహారా హాజరు కానున్నారు.



ఈ కళ ఉత్సవంలో తెలంగాణ రాష్ట్రంలో 9 నవోదయ విద్యాలయాలకు (ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం వరంగల్, మహబూబ్ నగర్, నల్గొండ, నిజామాబాద్ రంగారెడ్డి, మెదక్) చెందిన సుమారు 150 మంది విద్యార్థులు కళ ఉత్సవంలో పాల్గొని వారి కళా ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో వివిధ కేటగిరీలలో విద్యార్థులు తమ కళ ప్రతిభను ఇక్కడి ప్రదర్శనలో ఎంపికైన విద్యార్థులు బెంగుళూరులో జరిగే రీజనల్ కు ఎంపిక అవుతారు. ఈ ఉత్సవంలో విద్యార్థులు ముఖ్యంగా శాస్త్రీయ సంగీతం కర్ణాటక హిందుస్తానీ, సాంప్రదాయ తెలంగాణ జాతీయ జానపద గాత్ర సంగీతం, శాస్త్రీయ వాద్య సంగీతం మరియు దేశీయ వాద్య సంగీతం, శాస్త్రీయ నృత్యాలు(క్లాసికల్ డాన్స్), జానపద నృత్యం, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, శిల్పకళ మట్టితో బొమ్మలు తయారుచేయడం స్థానిక బొమ్మలు తయారీ, ఏకపాత్రాభినయం మొదలగు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి.. ఎంపిక చేస్తారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



నవతెలంగాణ-పుల్కల్

మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి బాబు మోహన్ అన్నారు. పుల్కల్ మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామంలో వివిధ పార్టీల నాయకులు సుమారు 50 మంది బాబు మోహన్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బాబు మోహన్ మాటాడుతూ.. తాను మంత్రిగా ఉన్నప్పుడు అందోల్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. ప్రతి గ్రామానికి బీటీరోడ్లు, వ్యవసాయానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, చేతివృత్తుదారులకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తమదేనన్నారు. కానీ ఇప్పుడు ఉన్న స్థానిక ఎమ్మెల్యే స్వార్థ ప్రయోజనాలకే పరిమితమై.. వేల ఎకరాల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతంగా కబ్జాలు చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకో లేదన్నారు. ఇప్పుడు మళ్లీ అది చేస్తా.. ఇది చేస్తామంటూ సాధ్యం కాని హామీలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారన్నారు. ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆందోల్ నియోజకవర్గం కన్వీనర్ శేఖర్, జిల్లా నాయకులు శ్రీనివాస్, జగన్నాథం, పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పాండరీ, ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి భగవాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

కామ్రేడ్ సత్తయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురి గ్రామ సీపీఐ(ఎం) సీనియర్ కార్యకర్త కామ్రేడ్ పసుల సత్తయ్య మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున అస్వస్థతకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్లారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. పసుల సత్తయ్య పార్టీ గ్రామ శాఖలో కీలక పాత్ర పోషించాడని, నిబద్ధతతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఒక గుర్తింపు పొందిన పార్టీ కార్యకర్తగా గ్రామంలో పేరు సంపాదించుకున్నాడని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని, ఆశయాన్ని ముందుకు తీసుకు తీసుకెళ్తామని అన్నారు.భవిష్యత్తు లో సత్తయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, నాగపురి కనకయ్య, బోయిని మల్లేశం, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, తాడూరి మల్లేశం, దర్శనం రమేష్, ఆవుల చంద్రయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రతలో భాగస్వామ్యులవ్వాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ భాగస్వాములు కావాలని మిర్జాపూర్ (బి) పంచాయతీ సెక్రెటరీ గాయత్రి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మిర్జాపూర్(బి) గ్రామ పంచాయతీలోని వీధుల్లో తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని అవగాహన కల్పించారు. ఈ మేరకు పంచాయితీ కార్మికులు, గ్రామస్తులు, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమన్, విద్యార్థులు గ్రామస్తులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
గురువారం | 21 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో ఉచిత లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లను టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు రామ్‌నగర్ కాలనీ సభ్యులు ఘనస్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. 18 ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరికి లైసెన్స్ అందించడమే తన లక్ష్యమన్నారు. డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా లైసెన్స్ ఇప్పించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రకటించారని.. అందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, నాయకులు జైపాల్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, జీవి శ్రీనివాస్ , బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర హాజరై మాట్లాడుతూ.. వెదురు వృత్తిపై ఆధారపడ్డ మేదరులకు ప్రభుత్వం ఉచిత వెదురు బొంగులు పంపిణీ చేయాల న్నారు. వెదురు సాగుకు భూమి పంపిణీ చేయాలని, మేదరులకు ఐదు లక్షల ఆర్థిక సాయం, పెన్షన్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నందికంటి నర్సింలు కోశాధికారి రాజు, జిల్లా నాయకులు ఆంజనేయులు, వెదురు బొంగు దుకాణదారుల అధ్యక్షులు జొర్రిగల లోకదాస్,ఉపా అధ్యక్షులు మల్లేశం కోశాధికారి శేఖర్ వెదురు దుకాణ దారులు విజయ, సరితా, లలిత నారాయణ, రాజు, వెంకట్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌కు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-సంగారెడ్డి

పీఆర్టీయూ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించడంతో ఆ యూనియన్ నాయకులు సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో చింతా ప్రభాకర్ ను బుధవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. స్వీట్స్ తినిపించి శాలువాతో సత్కరించారు. చింత ప్రభాకర్‌కు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎ భరోసా ఇచ్చారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరాయి. దీక్షల్లో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద వినూత్న రీతిలో అర్ధనగ్న ప్రదర్శన చేసి మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మధురానేని శేషాద్రి మాట్లాడుతూ.. వెంటనే పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు. మినిమం టైం స్కేల్ కల్పించాలని కోరారు. ప్రభుత్వం సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమన్నారు.

సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షకార్యదర్శుల ఎన్నిక





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ప్రముఖ వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సలహాదారులుగా మాజీ మున్సిపల్ చైర్మెన్లు మహంకాల్ సుభాష్ గుప్తా, ముత్యాల చందు, మురళీకృష్ణ గౌడ్, అల్లాడి నర్సింలు, కమిటీ సభ్యులుగా భాస్కర్ యాదవ్, నర్సింలు, శ్రీనివాస్ గుప్త ,సుధీర్ బండారి,నామ రవికిరణ్, అరుణ్, అశోక్ బల్కేరి రాములు నేత, మోతీరామ్‌ల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రతీయేడాది మాదిరిగా జహీరాబాద్‌లో గణేష్ ఉత్సవలను శాంతియుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో ఎకో ఫ్రెండ్లీ గణేశా



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులు ఎకో ఫ్రెండ్లీ గణేష్ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఎకో ఫ్రెండ్లీ గణేష్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చేపట్టిన కార్యక్రమం విశేషంగా అలరించిందంటూ పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థి ప్రతినిధి బృందాన్ని ప్రతిభ విద్యానికేతన్ ప్రిన్సిపల్ అభినందించారు.

గంజాయి మత్తులో యువత

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని యువత గంజాయి మత్తుకు బానిసలవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బొంతపల్లి, దోమడుగు, అన్నారం, గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల కార్మికులు, యువకులు భారీగా వ్యసనాలకు బానిసలవుతున్నారు. ధాబా, పాన్ డబ్బాల్లో సిగరెట్లలో నింపుకొని గంజాయి సేవిస్తున్నట్టు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు కొందరు వ్యక్తులు అడ్డాలుగా టోల్ ప్లాజాతో పాటు పలు గ్రామాల్లోని దాబాల వద్ద ఏర్పాటు చేసిన డబ్బాల్లో గంజాయి విక్రయిస్తున్నారని పలువురు చెబుతున్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి.. ఆయా గ్రామాల్లోని షాపుల్లో, పాన్ డబ్బాలలో తనిఖీలు నిర్వహించి యువతను వ్యసనాల నుండి కాపాడాలని కోరుతున్నారు.

గర్భిణీలకు సరుకులు పంపిణీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు సమ్మెలో ఉండడంతో.. ప్రత్యామ్నాయంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అంగన్వాడీ కేంద్రాలను తెరిపిస్తు న్నట్టు ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత తెలిపారు. ఈ మేరకు బుధవారం న్యాల్కల్, చాల్కి అంగన్వాడీల కేంద్రాలను తెరిచి.. మండల పంచాయతీ అధికారి సురేష్, పంచాయతీ సెక్రెటరీలు ఆయా అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలగకుండా గుడ్లు, పాలు, పప్పులు, సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాల్‌కల్ పంచాయతీ కార్యదర్శి రవీందర్, గర్భిణీ స్త్రీలు తదితరులు ఉన్నారు.

నేడు బొల్లారంలో బాలనాగమ్మ పౌరాణిక నాటకం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

శ్రీ శివసాయి నాట్య కళామండలి ఆధ్వర్యంలో బొల్లారం కేబీఆర్ కాలనీలోని సాయిగుడి వద్ద బాల నాగమ్మ నాటికను నేటి(గురువారం) రాత్రి తొమ్మిది గంటలకు ప్రదర్శించనున్నట్టు నిర్వాహకులు మాజి ఎంపీటీసీ, పాత్రికేయులు రాగాల లక్ష్మీ నాయుడు తెలిపారు. పురవాసులు ప్రతి ఒక్కరూ ఈ నాటికను తిలకించి కళాకారులను ఆశ్వీరందించి జయప్రదం చేయాలని కోరారు.



జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం హెూతి(కే) తాండాకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాంచందర్ రాజానర్సింహా, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయ కులు సుధీర్ బండారి, తుకరామ్, ముదిరాజ్ తరుపున రాథోడ్, పాండు, వినోద్, సతీష్, సుభాష్ పాల్గొన్నారు.

ప్రచార జోరు షురూ..!



- రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయం
- ఆత్మీయ సమ్మేళనాలతో ఆకట్టుకునే చర్యలు
- ముఖ్య కార్యకర్తలకు పెరిగిన ప్రాధాన్యం?
- క్షేత్రస్థాయిలో బలం పెంచుకునే ప్రయత్నాలు ముమ్మరం
- పిలవగానే శుభకార్యాలకు హాజరు
- అక్కడక్కడ ఎదురవుతున్న వ్యతిరేకత

ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే బీఆర్ఎస్ అధిష్టానం.. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను కూడా ఖరారు చేయడంతో.. వారు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రచారం షురూ చేశారు. ఏ చిన్న కార్యక్ర మం జరిగినా పిలవగానే హాజరవుతున్నారు. అసంతృప్తిలో ఉన్న లీడర్లను బుజ్జగిస్తూ.. అందరినీ ఒక్కతాటిపైకి తేవడానికి ప్రయ త్నాలు చేస్తున్నారు. అక్కడక్కడ వ్యతిరేకత ఎదుర వుతున్నా.. స్థానిక లీడర్లతో సమన్వయం తీసుకొస్తు న్నారు. అలాగే సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు కూడా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తుంటే.. ఏ క్షణంలోనైనా ఎన్నికలు రావొచ్చనే భావనతో అన్ని పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

నవతెలంగాణ-ఝరాసంగం

బీఆర్ఎస్ అధిష్టానం అధికశాతం సీట్లను సిట్టింగులకే మరోమారు కేటాయించిన విషయం విధితమే. అందులో భాగంగా జహీరాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఈసారి కూడా మాణిక్‌రావునే వరించింది. దీంతో ఆయన ప్రచార హోరు షురు చేశారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలించా లంటూ మండల కేంద్రాల ప్రజలను ఆకట్టుకునే ప్రయ త్నాలు ప్రారంభించారు. దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు తదితర కార్యక్రమాలకు తమకు అనుకూలంగా మార్చుకుంటూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. దీనికితోడు ఆత్మీయ సమ్మేళనాలు, కుల సంఘాలు, యువజన సంఘా లు, మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహి స్తూ వారి అవసరాలకు అనుగుణంగా హామీలు ఇస్తున్నారు. అలాగే పార్టీ కార్యకర్తల ఇళ్లలో జరిగే ఫంక్షన్లతో పాటు, ఎవరు ఆహ్వానించిన వారి శుభకార్యాలయాలకు నేరుగా హాజరై ప్రత్యేక గిఫ్ట్‌లు అందిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలకంటే ముందు ప్రచారం పూర్తి చేయాలనుకుంటున్న ఎమ్మెల్యేకు పర్యటనల్లో అక్కడక్కడ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీన్ని కప్పిపుచ్చేందుకు మండల పరిధిలోని ఆయా గ్రామాల బీఆర్ ఎస్ గ్రామాధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులతో శనివారం మాచ్నూర్ గ్రామ శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి అసంతృప్తులను బుజ్జగించినట్లు సమాచారం. ఈసారి పోటీలో తన సొంత మండలమైన ఝరాసంగం నుంచి అధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపినట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

అధిక మెజార్టీ లక్ష్యంగా ఎమ్మెల్యే సమాలోచనలు..

2024లో రాబోయే సాధారణ ఎన్నికల్లో మండలం నుంచి బీఆర్ఎస్‌కు అధిక మెజారిటీ తీసుకురావడం లక్ష్యంగా పార్టీ ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇన్చార్జితో సహా సమాలో చనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి గ్రామాల వారిగా తమ పార్టీకి ఎంత పర్సెంట్ ఓటర్లు అనుకూలంగా ఉన్నారు? మిగిలిన ఓటర్లంతా ఎందుకు అసంతృప్తులుగా ఉన్నారో తెలుసుకునే ప్రయత్నంలో పార్టీ శ్రేణులు చర్చలు జరుపుతున్నారు. అసంతృప్తిగా ఉన్నవారికి ఇదే విధమైన ఆఫర్లు ఇవ్వాలి? వారిని ఏలా గాలం వేయాలి? ఈ నాయకులు చెప్తే ఆ ఓటర్లు వింటారు అన్న కోణంలో పరిశీలిస్తున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ పార్టీలో జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా డాక్టర్ చంద్రశేఖర్ ఆ పార్టీ నాయ కులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన సం గమేశ్వర స్వామి దర్శనానికి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినట్లైనది. గత 17వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభకు భారీగా జన సేకరణ చేపట్టి తమ క్యాడర్ ఇది అని ఆ పార్టీ చెప్పుకోగలిగింది.

ఇక సీపీఐ, సీపీఐ(ఎం)లు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. ఉద్యోగ, కార్మికుల పక్షాన నిలబడుతూ ప్రజా పోరాటాలకు జీవం పోస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్నారు. ఏది ఏమైనా రాజకీయ పార్టీల మధ్య వేడి చెలరేగుతుంది. కానీ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారు? ఎలాంటి నాయకుడిని ఎన్నుకుంటారో? తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగుతున్న నిరాహార దీక్షలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ వర్గీకరణ కోసం జహీరాబాద్ నియోజకవర్గంలో 7వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. జహీరాబాద్ ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో నవీన్‌కుమార్, నర్సింములు, రత్నం, శ్రీనివాస్, రాజు, రాజేందర్, యిర్మియాల దీక్షకు కొనసాగింపుగా యూదా, రవీ ముదిరాజ్, జమీర్, అల్లావుద్దీన్, అబ్దుల్లాలు బుధవారం దీక్ష ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈ నెల 18నుంచి కొనసాగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరా టానికి కట్టుబడి ఉన్నామంటున్న బీజేపీ నాయకులు.. పార్లమెంటులో బిల్లు పెట్టకుండా కాలయాపన చేస్తే రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. దీక్షలో భాగంగా జహీరాబాద్ మాదిగ యువత పెద్ద ఎత్తున పాల్గొని జహీరాబాద్ ముంబాయి 65వ జాతీయ రహదారి పై నిరసన, ధర్నా చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ, ఎమ్మెస్పీ కన్వీనర్ జైరాజ్, సుకుమార్, మధు, ముర్షల్, జానీ, హేమనంద్, సన్నీ, పరమేష్, మహిపాల్, ప్రశాంత్, చిన్న, రాజు, సుందర్, శ్యామ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో ఘనంగా జిల్లా స్థాయి 67వ ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పటణంలోని మైత్రి క్రీడా మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రభుత్వం ప్రతి ఏటా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంచేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానాన్ని రూ.7 కోట్లతో తీర్చిదిద్దామన్నారు. ఐదెకరాల విస్తీర్ణంతో వివిధ మండలాల్లో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వివిధ క్రీడ అంశాల్లో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. విద్యార్థి దశనుండే క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రుల సైతం సంపూర్ణ ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు పాండురంగారెడ్డి, రోజా బాల్‌రెడ్డి, లలితా సోమిరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొట్టమొదటిసారిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, మైనార్టీ బంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎలాంటి సిఫార్సులకు తావులేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతిపక్షాలు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించాలని, ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ మొట్టమొ దటిసారిగా దళిత బంధు గృహలక్ష్మి మైనార్టీబంధు, బీసీ బంధులాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పూర్తిస్థాయిలో ఇంటింటి విచారణ తర్వాతే లబ్ధిదారు ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంగన్వాడీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వేతనాలు పెంచుతూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు వెంటనే విరమించి విధుల్లోకి చేరాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి పాఠశాలలకు తాళాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని, సంబంధిత ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పటాన్‌చెరు జాతీయ రహదారి నుంచి పెద్దకంచెర్ల మీదుగా దౌల్తాబాద్ బ్రిడ్జి వరకు రూ.18 కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టబోతున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన స్పోర్ట్స్ కిట్లను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీడీవో బన్సీలాల్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌లపై దాడులు హేయనీయం





నవతెలంగాణ-జహీరాబాద్

జర్నలిస్టులపై దాడులు చేయడం హేయనీయని టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ మెహబూబ్‌అలీ, జై శ్రీనివాస్ శాస్త్రిలు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో వివిధ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఓ జర్నలిస్టుపై ఎంపీపీ అనిల్‌రెడ్డి దాడికి పాల్పడడం సరికాదని.. వెంటనే సదరు ఎంపీపీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వార్తల్లో నిజం లేకుంటే ఖండించే హక్కు ఉన్నదని లేదా చట్టాన్ని ఆశ్రయించాలే గానీ ఇలా భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమన్నారు. ఈ చర్య ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమే అన్నారు. వెంటనే సదరు ఎంపీపీపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.. లేనిపక్షంలో జర్నలిస్టులందరం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు అశోక్ కుమార్, ఏలియా నవీన్, సంతోష్ కుమార్, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అక్రమ్ పటేల్, హనుమంతు, శీను, నర్సింలు ,కిరణ్ కుమార్, స్వామి, సంతోష్, బసవరాజ్, షేక్ అయ్యూబ్, జ్ఞానరెడ్డి , జగన్, ముజాహిద్, రాజేష్, కరీం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ఉర్దూ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

వట్‌పల్లి : జర్నలిస్టు వీరేందర్ పై దాడికి పాల్పడిన అధికార పార్టీ నాయకుడు, అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వట్‌పల్లి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టు దాసయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం దాసయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టు వ్రాసిన కథనం తప్పు అయితే.. ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి ఖండించాలని లేదా పరువు నష్టం అనిపిస్తే కోర్టులను ఆశ్రయించాలి తప్పా.. ఇలా దాడులకు దిగడం సరికాదన్నారు. సమాజానికి నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే సహించేది లేదన్నారు. జర్నలిస్టుపై దాడి, అక్రమ కేసు పై నిరసన, భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని..ఛలో అల్లాదుర్గ్ కార్యక్రమానికి జర్నలిస్టులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

కబ్జాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల అసైన్మెంట్ ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామన్నారు. బుధవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ, అసైన్మెంట్, శిఖం భూముల్లో కొంతమంది యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నా.. రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లాలోని కంది, పటాన్చెరువు, అమీన్ పూర్, జిన్నారం, కొండాపూర్, సదాశివపేట, మునిపల్లి, హత్నూర, గుమ్మడిదల, కోహిర్, జహీరాబాద్, ఝరాసంఘం, నారాయణఖేడ్, మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు, అసైన్మెంట్, చెరువు శిఖం భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారికి అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, వారికి వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో అసైన్మెంట్ భూములిచ్చిన దళితులకు కొత్త పట్టాపాస్ పుస్తకాల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదన్నారు. పేదలకు భూములు పంపిణీ చేయాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అడిగితే భూములు లేవని చేతులెత్తేస్తున్నారని.. కానీ రియల్ ఎస్టేటర్లు, కబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామన్నారు. ఇప్పటికే కబ్జాల గురైన భూములను వెలికి తీసి వాటిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివ, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులుమహేష్, మోహన్ దాస్, జయ్ కుమార్, మల్లేష్, దివాకర్, ప్రభు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా ఝరాసంగం సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-ఝరాసంగం

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 19 శాఖలు హాజరు కావాల్సి ఉండగా, కొన్ని శాఖలు గైర్హాజరు అయ్యాయి. అటవీ భూమికి కంచే లేకపోవడం వల్ల అడవి పందులు రైతులు సాగు చేస్తున్న పంటలకు నష్టం కలిగిస్తున్నాయని ఆ శాఖ అధికారులకు ఎంపీపీ కటికే దేవిదాస్ తెలిపారు. దీంతో అటవీ శాఖ అధికారులు సమాధానం చెబుతూ.. పందుల ద్వారా పంట నష్టం జరిగితే వ్యవసాయ శాఖ ద్వారా నివేదిక పంపినట్లైతే నష్ట పరిహారం అందజేస్తామన్నారు. కోతులు, కొండెంగలు, గ్రామంలోని స్కూల్ విద్యార్థులకు, గ్రామ స్తులకు వెంబడిస్తున్నాయని అటవీశాఖ అధికారులకు సమా చారం అందించిన పట్టించుకోవడం లేదని ఎల్గోయి గ్రామ ఎంపీటీసీ సంగీత సభా దృష్టికి తీసుకొచ్చారు. జీర్లపల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగు నీరు రావడం లేదని కో- ఆప్షన్ మెంబర్ ఎక్బల్ జనిమియ ఆ శాఖ అధికారిని ప్రశ్నిం చారు. అంగన్వాడీ టీచర్లు గత పది రోజులుగా సమ్మె చేస్తు న్న కారణంగా సెంటర్లలో గర్భిణీలకు, బాలింతలకు, ఐదేండ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం ఇబ్బందిగా మారుతుందని సర్పంచులు ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సుజాత, సూపరింటెంట్ మారుతి విట్టోభ, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఆశాల సమ్మె నోటీస్



నవతెలంగాణ-జోగిపేట

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు బుధవారం జోగిపేట ఆశా కార్యకర్తలు స్థానిక తహసిల్దార్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రేణుక, మానెమ్మ లక్ష్మి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరవడం బాధాకరం

- మూడునెలలకోసారి సమావేశాలు ఉన్నా.. హాజరుకారా?
- ప్రజా ప్రతినిధుల తీరుపై ఎంపీపీ అసహనం
- గ్రామాల్లో మద్యం దుకాణాలు అరికట్టండి



నవతెలంగాణ-జోగిపేట

మూడు నెలలకు ఒకసారి గ్రామాల అభివృద్ధిపై చర్చించే సమావేశాలకు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కాకపోవడం బాధాకరమని ఆందోల్ ఎంపీపీ జోగు బాలయ్య అసహనం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం చర్చించే సమావేశాలకు రాకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ బాలయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీధర్ తన నివేదికను చదువుతుండగా.. నాదులాపూర్, ఎర్రారం సర్పంచ్‌లు తమ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి కూడా తమ గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేసినా.. ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. మండలానికి 9 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరయ్యాయని, వాటికి వెంటనే స్థలాలను చూపించాలని ఎంపీపీ బాలయ్య, తాలెల్మ పీహెచ్‌సీ డాక్టర్ సత్యనారాయణలు ఆయా గ్రామాల సర్పంచ్‌లను ఆదేశించారు. మండలంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా.. పనుల వద్ద శిలాఫలకాలు వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీపీ బాలయ్య అన్నారు. పంటల నమోదు కార్యక్రమం ఈ నెల 31 వరకు ఉందని, రైతులు తమ పంటల వివరాలను నమోదు చేయించాలని ఏవో విజయరత్న సూచించారు. మండలంలో 51 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను ఒకటి మాత్రమే కొనసాగుతుందని, మిగతా కేంద్రాలను తెరిపించడంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు ఐకేపీ చొరవ చూపాలని ఐసీడీఎస్ సీడీపీవో రేణుక తెలిపారు. ఉపాధి హామీలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాల్లో పదోతరగతి పాసైన వారికి ఉన్నతి పథకం కింద ఉద్యోగ అవకాశాల కోసం పలు రంగాల్లో శిక్షణను ఇచ్చి, అవకాశాలను కల్పిస్తారని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీవో సౌజన్య తెలిపారు. నేరడిగుంటకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ కృష్ణాగౌడ్ సూచించారు. ప్రభుత్వం అయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటుందని, దీనిని సాగు చేస్తే అధిక లాభాలను పొందవచ్చునని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఖాదిరాబాద్ రమేష్, ఎంఈవో కృష్ణ, పీఆర్ ఏఈ మొగులయ్య, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ ఏఈ మనోజ్, వేటర్నరి డాక్టర్ సవ్యధ్యరాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 21 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

శేరిపల్లిలో స్వచ్ఛతా హి సేవా



నవతెలంగాణ-నార్సింగి

శేరిపల్లి గ్రామంలో సర్పంచ్ చెప్యాల మల్లేశం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మహిళలకు స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటిలోని చెత్తను తడి చెత్త పొడి చెత్తను గుర్తించి వేరు చేసి గ్రామ పంచాయితీ నుంచి చెత్తను సేకరించే వాహనంలో విడిగా వేయాలని సూచించారు. ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రైడే ను పాటిస్తూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో చెత్త డంపింగ్ యార్డును పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి రమేష్, నాయకులు జంగం స్వామి, నేరెళ్ల కుమార్, సందీప్, సీ.ఏ రామచంద్రం, గ్రామ మహిళలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ- చేగుంట



చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ అన్నారు. బుధవారం చేగుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే బీజేపి 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన 50 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఒరిగిందేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.

22న ప్రజా గాయకుడు గద్దర్ సంతాప సభ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లో ఈ నెల 22వ తేదిన ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ సంతాప సభను నిర్వహిస్తున్నట్లు కళాకారులు రమేష్ , నర్సింలు, ప్రభాకర్, మైసయ్య, కృష్ణలు తెలిపారు.కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంతాప సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం, ప్రజా గాయకురాలు విమలక్క ,మధుప్రియ, గద్దర్ కూతురు వెన్నెల వస్తున్నట్లు తెలిపారు. ఈ సంతాప సభకు కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

చీడపురుగుల నివారణ చర్యలపై రైతులకు అవగాహన

- వ్యవసాయ అధికారి రాజశేఖర్

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండలంలోని వరి పొలాలను వ్యవసాయ అధికారి రాజశేఖర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిని రజితతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చీడపురుగుల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలు కాండం తొలిచూపు అధికంగా ఉన్నదని దీని ద్వారా పంటకు అపార నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దీని నివారించడానికి కాట్రాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రామ్స్ ఎకరానికి, లేదా క్లోరంట్రా నీలిప్రోలు 60 ఎం.ఎల్ ఎకరానికి, చొప్పున స్ప్రే చేసుకోవడం వలన ఈ పురుగు ఉద్రుతిని తగ్గించవచ్చన్నారు.

ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన ఉద్యమాలతోనే కేంద్రం దిగి వచ్చి పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినట్టు రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు పార్లమెంట్‌లో అసెంబ్లీలో 33% రిజర్వేషన్ అమలు చేయడం జరిగిన సందర్భంగా కవితను మర్యాద పూర్వకంగా బుధవారం ఆమె స్వగృహంలో ఆర్టిఐ కమిషనర్ మొహమ్మద్ అమీర్ తో కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేసీఆర్ సేవాదళం సోషల్ మీడియా కన్వీనర్ జావిద్ పటేల్ మనోహరాబాద్ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు కోనాయిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్, సోషల్ మీడియా మనోహరాబాద్ కన్వీనర్ రఘు గుజ్జి, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

నందిగామలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతి ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్విజ్, రంగోళి వ్యాస రచన పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, ఉప సర్పంచ్ గెల్లు రాజ్యం, వార్డు మెంబర్ ఇమామ్ సాబ్,ప్రధానోపాధ్యాయులు దేవరాజు గౌడ్, ఉమారాణి,నాగలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పంట పొలాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పంట పోలాలో అక్కడక్కడా మోగి పురుగును గమనించడం జరిగిందని తెలిపారు. మోగి పురుగు నివారణకు ఎకరా కు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు మందును 200 లీటర్ల నీటి లో కలుపుకుని పిచకారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు శ్రీరామ్ రాములు, నేరెళ్ళ నర్సింహులు మండల వ్యవసాయ అధికారి తో పాటు పాల్గొన్నారు.

భజరంగదళ్ సేవాసమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు



నవతెలంగాణ-నిజాంపేట

మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట గణేష్ మండపంలో రామాయణంపైనా వ్యాసరచన పోటీలు, వినాయక చిత్రపట పోటీలు నిర్వహించి పర్యావరణ రక్షణకు మట్టివినాయకుల ఆవశ్యకత పైనా అవగాహన కల్పించారు. గురువారం సాయంత్రం ఉట్టి కార్యక్రమం, శుక్రవారం నుంచి మాస్టారుచే కోలాటం నేర్పించబడును ఆదివారం గణపతి హెూమం, బహుమతుల ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతు, గత 3 సంవత్సరాలుగా మట్టి వినాయకుణ్ణి ప్రతిష్ఠించి, సాంస్కృతిక కార్యకమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, ఉత్సాహంతో ముందుకు వస్తున్న సభ్యులకు ఆ వినాయకుని ఆశీర్వాదంతో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో సమితి సభ్యులు జి పి స్వామి, శెనిగేపల్లి తిరుపతి, కొమ్మట స్వామి, బట్టా శ్రీనివాస్, బక్కోళ్ల రమేష్, చింతకాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో బుధవారం హమాలీసంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారని గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ సంఘం ఆరవ వార్షికోత్సవంలో భాగంగా గందే లింగమూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారన్నారు.ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పాడిపంటలు సుభిక్షంగా పండాలని మండల గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గందె లత లింగమూర్తి, విగ్నేష్, హమాలీ సంఘం సభ్యులు జాల నర్సింలు, బండారి నర్సింలు, సురేందర్, నవీన్, మహేష్, కిష్టయ్య, భూషణం, రాజేష్, శంకర్, బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా తెలంగాణ

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట



తెలంగాణా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు అనాలోచిత ధోరణితో రాష్ట్రాన్ని పరిపాలించారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతు రుణమాఫీ చేస్తున్నామన్నారు. దళిత బంధు గ్రామాల వారిగా అందిస్తున్నట్లు తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని,మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తూ,పేదల సౌలభ్యం కోసం కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు, గతంలో సాగు నీరు కోసం ఘనపూర్ ఆనకట్ట కింద వేలాది ఎకరాల రైతులు పడరాని పాట్లు పడేవారని, ప్రస్తుత ముఖ్యమంత్రి సింగూరు నీరు హైదరాబాద్ వాసుల తాగునీటి కోసం కాకుండా, రైతంగం కోసం అందేలా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. ఇక రైతు బీమా పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయ్యేలా కనిపించడం లేదని ఆమె పేర్కొన్నారు. మెడికల్ కళాశాల మంజూరి చేసుకోవడం గొప్ప విషయమన్నారు. గత పాలకులు ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి జగన్,రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గడీల శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ పట్ల ఎమ్మార్పీఎస్ హర్షం

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్



నవతెలంగాణ-కొల్చారం

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటులో మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు ఎమ్మార్పీఎస్ తరపున సాగతిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 30 సంవత్సరాలుగా మాదిగలు కలలు కన్న చిరకాల కోరిక ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అలాగే 33 శాతం రిజర్వేషన్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 80 శాతం ప్రాతన్యత కల్పించాలని కోరారు. అదేవిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలు చట్టసభలోకి రావాలని నాడు రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపరచడం నేడు ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, పెద్దలిగన్నగారి కిష్టయ్య చిన్నగారి ముర్షత్, పిఎల్ నాగయ్య, పుర్ర మల్లయ్య, పెంటయ్య, బాలయ్య , పుర్ర మహేష్, గంగరాములు, ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో 33 శాతం మహిళా బిల్లును ప్రవేశపెట్టడం పట్ల నర్సాపూర్ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం నర్సాపూర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయి పల్లి గోపి, నర్సాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్లాస్ మల్లేష్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు రఘువీరా రెడ్డిలు, మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న మహిళా బిల్లు కలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రవేశపెట్టి సహకారం చేశారన్నారు. ఈ మహిళా బిల్లుతో చట్టసభల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత దక్కనుందని తెలిపారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ తరుపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సంఘసాని సురేష్, శివంపేట మండల అధ్యక్షుడు రవి గౌడ్ , కౌడిపల్లి బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, నాయకులు, నాగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

పార్లమెంట్ చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని స్వాగతిస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మహిళా మొర్చా మండల అధ్యక్షురాలు సుతారి రాజ్యలక్ష్మి, సూతారి దివ్యలతల సమక్షంలో పార్టీ శ్రేణులతో పాటు మండల కేంద్రంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుతారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేశ చరిత్ర లోనే మహిళా బిల్లును తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్ మోర్చా పున్న రమేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మైలారం లక్ష్మణ్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, దాయం నరేష్, రాజశేఖర్ రెడ్డి, పోచమ్మల స్వామి, పెద్ద తాండా బూత్ అధ్యక్షుడు వసురాం నాయక్, మధు, కుక్కల గంగాధర్, శ్రీరామ్ మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులుగా మహేష్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



తూప్రాన్ మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఎన్నికలను జిల్లా కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ అధ్యక్షతన నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఎన్నికలలో మండల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులుగా, కార్యదర్శిగా వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ తూప్రాన్ మండల కార్మిక సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా శేఖర్. కార్యవర్గ సభ్యులుగా బాలయ్య, యాదగిరి, స్వామి, శివకుమార్, అమ్మ, వరమ్మ, వీరమని సాయమ్మ లక్ష్మి, సత్తమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. మండలంలోని కార్మికులకు అండగా ఉండాలని ఎవరికి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఈద్గాకు నిధులు మంజూరు చేసిన మంత్రి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మున్సిపల్ కేంద్రంలోని మైనార్టీలకు చెందిన ఈద్గా అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించినట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు రాష్ట్ర ఆరోగ్య, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను హైదరాబాద్‌లోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఈద్గా పూర్తిగా పురాతనమై, శితిలావస్థలో ఉండి, ప్రార్థన సమయం లో స్థలం సరిపోవడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈద్గా వద్ద సీసీరోడ్డు, కరెంటు స్తంబాలు, లైటింగ్ కావాలని కోరినట్టు తెలిపారు. దాంతో మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మైనారిటీ నాయకులు రబ్బానీ, సత్తార్,బురాన్ , హైమద్ , ఉమర్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

- మనోహరాబాద్ మండలం వ్యవసాయ అధికారి స్రవంతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎంతో లాభదాయకమని పంటతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రైతులు ఆయిల్ ఫామ్ సాగును చేయాలని మనోహరాబాద్ మండలం వ్యవసాయ అధికారి స్రవంతి రైతులకు సూచించారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు సూచించారు. మొక్కలను 90 శాతం రాయితీతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతుకు మొదటి నాలుగు సంవత్సరాలు 4200 ప్రతి సంవత్సరం అందజేస్తుందని అలాగే రాయితీతో డ్రిప్ ఇరిగేషన్‌ను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో పాటు అంతర్ పంటలను కూడా వేసుకోవడంతో రైతులకు లాభసాటిగా ఉంటుందని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సచిన్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

- మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్

నవతెలంగాణ-మెదక్



అల్లాదుర్గం సాక్షి జర్నలిస్టు వీరెందర్‌పై అల్లాదుర్గం ఎంపిపి అనిల్ రెడ్డి దాడి చేయడాన్ని మెదక్ ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రియాజ్‌లు తెలిపారు. బుధవారం మెదక్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు వెలికితీసే నేపథ్యంలో అధికార అహంకారంతో జర్నలిస్టును బూతులు తిడుతూ, దాడికి పాల్పడ్డ అల్లాదుర్గం ఎంపిపిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వార్తలో తప్పు ఉంటే ఖండించాల్సిందిపోయి భౌతిక దాడులకు దిగడం సరైందికాదన్నారు. జర్నలిస్టులపై దాడి చేయడమంటే పత్రిక స్వేచ్ఛను హరించడమేనన్నారు. జర్నలిస్ట్ నాయకుడిగా ఉండి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన చంటి క్రాంతి కిరణ్ నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. ఎంపిపి అనిల్ రెడ్డి పదవిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనిల్ రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మెదక్ ప్రెస్ క్లబ్ నాయకులు రాజశేఖర్, బివికె రాజు, ప్రకాష్, చింతల రమేష్, రహమత్, చంద్రశేఖర్ గౌడ్, నవీన్, శ్రీనివాస్ చారి, లక్ష్మీనారాయణ, కార్తీక్, రఘు, దుర్గేష్, నర్సింలు, వంశీ, శ్రీకాంత్, నవీన్ రెడ్డి, ఉషయ్య కృష్ణమూర్తి, సాయిలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

పత్రికా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంది బాగయ్య అన్నారు. మంగళవారం టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. అల్లాదుర్గం మండల సాక్షి విలేఖరి వీరేందర్‌పై ఆ మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దాడి చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. పత్రికలపై స్వేచ్ఛను హరించడమేనని ఆయన దుయ్యబట్టారు. నిజాన్ని నిర్భయంగా రాసే విలేఖరి వీరేందర్‌పై వ్యక్తిగత కక్షతోపాటు పార్టీ అహంకార ధోరణితో అనిల్ రెడ్డి తన నిరంకుశత్వంతో దాడి చేయడం సిగ్గుచేటన్నారు. తప్పుగా రాస్తే పత్రిక ముఖంగా సమావేశాలు నిర్వహించి ఖండించాలి కానీ ప్రత్యక్ష దాడులకు దిగడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. ఇలాంటి చర్యలు పూనుకుంటే పునరావృతం అవుతే తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు. ఇలాంటి చర్యలు పూనుకున్న అనిల్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆనంద్ కుమార్, మహేందర్ రెడ్డి, బీరప్ప, నర్సింలు, నాగరాజు, నాయి కోటి రాజు, దొంగ సాయిలు, సొంగ రాములు, నరేందర్, సుధాకర్, నవీన్ కుమార్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమ, మంగళ వారాల్లో పాఠశాల పిడి ప్రతాప్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించారు. బుధవారం ఈ పోటీల్లో బాలురు సీనియర్ విభాగంలో కబడ్డీ, ఖోఖో వాలీబాల్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. బాలుర సీనియర్ కబడ్డీలో జడ్.పి.హెచ్.ఎస్ కుకునూరు రెండో స్థానంలో నిలిచిందన్నారు సీనియర్ కోకోలో రెండో స్థానం జడ్.పి.హెచ్.ఎస్ కుకునూర్ నిలిచిందన్నారు. బాలికల సీనియర్ విభాగంలో కబడ్డీలో కేజీబీవీ ప్రథమ స్థానంలో నిలువగా, వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానములో, జూనియర్ బాలికల విభాగంలో కబడ్డీలో జడ్పిహెచ్ఎస్ బండపోసన్పల్లి విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు జెడ్ పి హెచ్ ఎస్ వెల్దుర్తి రెండో స్థానంలో నిలిచారన్నారు. జూనియర్ బాలల విభాగంలో కబడ్డీలో కుక్కునూరు ప్రథమ స్థానము నిలువగా, బండ పోసానిపల్లి విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారన్నారు. ఈ ఆటల పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ సింగ్ రాథోడ్ ఆయా పాఠశాలల పీఈటీలు నరేష్, కిరణ్, కమలవుద్దిన్, కమల, ఈ ఆటల పోటీలను నిర్వహించారు.

గ్రామ అభివృద్ధి కోసం స్థలాన్ని బహుకరించిన మైనంపల్లి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చిన్న శివునూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రక్కన ఉన్న 7 గుంటల 90 గజాల స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గ్రామ సర్పంచ్ కొటారి అశోక్, గ్రామ పెద్దలకు బహుకరించారు. బుధవారం చిన్న శివునూర్ గ్రామ సర్పంచ్ కొటారి అశోక్ ఆధ్వర్యంలో హైదరాబాదులో మైనంపల్లి హనుమంతరావు నివాసంలో కలసి రామాయంపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిన్న శివనూర్ గ్రామంలో కొనుగోలు చేసిన స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఇవ్వాలని కోరగా, తక్షణమే స్పందించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చిన్న శివునూర్ గ్రామంలో సర్వేనెంబర్ 423ఆ లో 7 గుంటల 90 గజాల స్థలం సుమారు రూ.25 లక్షల విలువ గలది క్షణం ఆలోచించకుండా గ్రామ అభివృద్ధి కోసం గ్రామాభివృద్ధి కోసం బహుకరించారు. పెద్ద మనసుతో మైనంపల్లి హనుమంతరావు చిన్న శివనూర్ గ్రామానికి తన పేరు మీద ఉన్న 7 గుంటల 90 గజాల స్థలాన్ని ఇచ్చినందుకు మైనంపల్లి హనుమంతరావుకు చిన్న శివునూర్ గ్రామస్తుల తరపున గ్రామ సర్పంచ్ కొటారి అశోక్, పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఒంటరి మహిళలకు కిరాణా సరుకుల పంపిణీ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ఒంటరి మహిళలకు ఉచితంగా కిరాణా సరుకులు అందజేసి వారికి సహకారం అందిస్తున్న ఐ టి సి బంధన్ సంస్థ ప్రతినిధులకు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ అభినందనలు తెలిపారు. బుధవారం మండలంలోని 54 మంది ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి రూ.12 వేల విలువచేసే కిరాణా సామాగ్రిని బంధన్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత సేవలను అందించడంతో వారికి ఎంతో తోడ్పాటుగా ఉంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, జీడిపల్లి సర్పంచ్ రేఖ మల్లేష్ ముదిరాజ్, సంస్థ అధికారి దీపక్ దాస్, సీనియర్ ఏసీ శామ్యూల్, నవీన్ సర్కార్, సిహెచ్ సతీష్, బ్రాంచ్ మేనేజర్ స్వర్ణకుమారి, సిబ్బంది రమాదేవి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్దిదారులకు రూ. 21,35,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందజేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా సొంత డబ్బులతో వైద్యం చేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జయరాజ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, అరవింద్ గౌడ్, బొద్దుల కృష్ణ, రాజు, సాదిక్, సాంబశివ రావు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మండలంలోని బ్యాతోల్ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు భరించలేక పురుగుల మందు తాగి సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మంగలి పోచయ్య (40) వృత్తి కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత కొన్ని నెలలుగా గ్రామంలో ఉన్న మంగలి షాపు సరిగా నడకపోవడంతో ఇబ్బందులతో బాధపడుతూ సోమవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు మెదక్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు మృతులతో పోరాడి బుధవారం మరణించాడని తెలిపారు. మృతుడి కుమారుడు అరవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సమయుద్దిన్ తెలిపారు.

న్యూట్రిషన్ కిట్‌తో తల్లి, బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

- కౌన్సిలర్లు బొగ్గుల చందు, విద్యారాణి శ్రీధర్



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారని కౌన్సిలర్లు బొగ్గుల చందు,విద్యారాణి శ్రీధర్, కొ-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజులు తెలిపారు. పోషక వారోత్సవాల్లో భాగంగా బుధవారం అంగన్వాడీ కేంద్రం-2లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తల్లులు ఆరోగ్యంగా, బలంగా వున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని, కాబట్టి తల్లులు ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్తు తరాన్ని ఆరోగ్యవంతమైన తరంగా మార్చుటకు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నారన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రతి రోజు పాలు, గుడ్లు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పుష్ప,లక్ష్మీ,కృష్ణ వేణి, విజయ నిర్మల, ఆశ వర్కల్లు మంజుల, స్వప్న, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయునికి ఎనలేని గౌరవం



నవతెలంగాణ-నంగునూరు

సమాజంలో ఉపాధ్యాయులకు ఎనలేని గౌరవం ఉన్నదని జెడ్పీటీసీ తడిసిన ఉమా, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోల సునీత, వివిధ సంఘాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు మంజూరీ

- జెడ్పీటీసీ కనగండ్ల కవిత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు కల్లేపల్లి, వడ్లూర్ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ.10 లక్షలు జెడ్పీ నిధుల మంజూరైనట్టు జెడ్పీటీసీ కనగండ్ల కవిత బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.6 లక్షలు, కల్లేపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన గుంటూర్ పల్లిలో రూ.లక్ష, వడ్లూర్ గ్రామంలో రూ.3 లక్షలతో హైమాస్ విద్యుత్ వీధి దీపాల నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభించనున్నట్టు జెడ్పీటీసీ కవిత తెలిపారు. ఆలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల మంజూరీ కోసం పాటు పడిన జెడ్పీటీసీ కవితకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అయా గ్రామాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం



నవతెలంగాణ-మద్దూరు

రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డిలపై 9 మంది పాలకవర్గ సభ్యులు పెట్టిన అవిశ్వాసం వీగినట్లు సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ డీసీఓ కరుణ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవిశ్వాసంపై ఉదయం 11 గంటల నుంచి 1:00 వరకు ఓటింగ్ కొరకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు, అవిశ్వాసంపై పాలకవర్గ సభ్యులు ఎవరు రాకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాసం వీగినట్లు ఆమె తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లపై మళ్లీ అవిశ్వాసం పెట్టాలంటే సంవత్సరం వరకు వీలులేదని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో సిద్ధిపేట సూపరిండెంట్ గౌతమ్ సొసైటీ సీఈవో బోయిని శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు



నవతెలంగాణ-తొగుట

బీటీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి సర్పంచ్ సిరినేని గోవర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లా రెడ్డి పేట ప్రధాన రోడ్డు నుంచి రజక కాలనీ,పెద్దమ్మ గుడి నుంచి గ్రామంలోని పాఠశాల రోడ్డుకు వెళ్లే మట్టి రోడ్లకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.1.20 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్ర పటాలకు ఎంపీటీసీ వేల్పుల స్వామి, గ్రామస్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్లకు ఎంపీ కృషితో మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేల్పుల స్వామి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవు నూరి పోచయ్య,ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చేబర్తిలో సామాజిక తనిఖీ గ్రామ సభ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 2021-2023 సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం నిర్వహించిన పనులకుగాను గ్రామ సభను చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ అధ్యక్షతన బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 01/07/21-03/03/23 కాలంలో నిర్వహించిన పని వివరాలు, కూలీల డబ్బుల చెల్లింపులపై ఎస్ఆర్పీ ప్రదీప్, డీఆర్పీ శివకుమార్ సమక్షంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,సివో రాజు, టిఏ సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, సిఏ లలిత, అంగన్‌వాడీ టీచర్లు, బీఆర్వోలు, ఉపాదిహామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కొత్త పార్లమెంట్ భవనంలో తొలి బిల్లు ప్రవేశపెట్టారని, అందుకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గాడి పల్లి అరుణారెడ్డి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లు అని ఎవరు చేయలేని సాహసం మోడీ చేశారని అన్నారు. మహిళలందరి తరఫున బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా ప్రబారి గుండ్ల జనార్ధన్, బందరమ కనకరాజు, సిద్దిపేట అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ బండి సుగుణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోషణ అభియాన్



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోషణ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆకుకూరలు బెల్లంతో కూడిన ఆహారాలు మాత్రమే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, అంగన్వాడి టీచర్లు బేజాడి యాకమ్మ, పబ్బతి దుర్గ లత, బోయిని భాగ్యమ్మ, గజ్జల మౌనిక, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి



నవతెలంగాణ-నంగునూరు : సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాస్ భాస్కర్ రెడ్డి బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి హఠాన్మరణంతో కుటుంబ సభ్యుల్లో, గ్రామస్తులు, పార్టీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉద్యమకారుడిగా నాటి ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించినట్టు గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

మల్లన్న గుట్టపై త్రిశూలం డమరుకం ఏర్పాటుకు భూమి పూజ



నవతెలంగాణ-కొమురవెల్లి:

కొమురవెల్లి మల్లన్న గుట్టపై త్రిశూలం డమరుకం ఏర్పాటుకు ఆలయ చైర్మన్ బిక్షపతి, ఆలయ ఈవో ఆలూరి బాలాజీ బుధవారం భూమిపూజ చేశారు. గుట్టపై ఉన్న సుదిమానుగుండు వద్ద రూ.63 లక్షల అంచనా వ్యయంతో ఆలయ నిధులతో త్రిశూలం, డమరుకం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వైరాగ్యం అంజయ్య, జెడ్పిటిసి సిద్ధప్ప, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, సూపరింటెంట్ నీల శేఖర్, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతి పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరి శోధన
- సంచాలకులు ప్రొపెసర్ రఘు రామ్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

క్షేత్ర స్థాయిలో అధిక సాంద్రత విధానంలో పత్తి పంట దిగుబడి అంచనా వేయుటకు ఈ ప్రయోగం ఉపయోగ పడుతుందని జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశోధన సంచాలకులు ప్రొఫెసర్ రఘు రామ్ రెడ్డి అన్నారు. బుధవారం బండా రుపల్లి మధిర గ్రామం మెట్టు వద్ద రైతులు బాల స్వామి రెడ్డి, మల్లవ్వ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో (సిఐసిఆర్) సెంట్రల్ ఇన్ స్టూట్ ఆఫ్ కాటన్ రిశోర్చ్ ద్వారా అధిక సాంద్రత పద్దతిలో విత్తిన ఆర్ఐసిహెచ్ 929 హైబ్రిడ్ పత్తి పంటను ఆయన సందర్శించారు. అదేవిధంగా వరి పంటలో రైతు సాగు చేసిన ఆర్డీఆర్-1200 అనే సన్న రకం వరి మిని కిట్‌ను పరిశీలించారు. అనంతరం ప్రొఫెసర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధిక సాంద్రత విధానంలో పత్తి పంట దిగుబడి అంచనా వేయుటకు ఈ ప్రయోగం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ పర్యటనలో వరంగల్ సహాయ పరిశోదన సంచాలకులు ఉమ రెడ్డి, తోర్నాల వ్య వసాయ పరిశోధన కేంద్రం డాట్స్ శాత్రవేత్తలు శ్రీదేవి, పల్లవి, విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి మెహన్, విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు గంగుల శ్రీని వాస్ రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ముస్లిం మైనార్టీల అండ



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుంచి మూడోసారి పోటీ చేస్తున్నడంతో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీలు కేసీఆర్‌కు కొండంత అండగా ఉంటున్నారని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీలు కేసీఆర్ విజయానికి తామంతా ఏకతాటిపై ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేసి మంత్రి హరీష్ రావుకు అందించారు. మంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ముస్లింలకు షాదిఖానా నిర్మించామన్నారు. రంజాన్ తోఫా, మైనార్టీ బంధును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ఏకగ్రీవ తీర్మాన పత్రం అందించారు. గజ్వేల్ పట్టణ తంజిముల్ మాస జిత్ కమిటీ సభ్యులు యూసుఫ్ ఉద్దీన్, జాఫర్ ఖాన్, కాజా విరాసత్ అలీ, నవాజ్ మీరా, కౌన్సిలర్ సభ్యులు రహీం, సైనా సమీరు, కో ఆప్షన్ సభ్యులు ఉమర్, ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రియాజ్, హిమాముద్దీన్, అబ్దుల్లా, సలీం, చాంద్ పాషా, ఇక్బాల్, జహీర్, నయీమ్ పాల్గొన్నారు.

బీఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సహాయం

- గౌరాయపల్లి పాఠశాలలో బ్యాగుల పంపిణీ
- ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

బీఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గౌరయపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు కొనసాగించాలని ఫౌండేషన్ చైర్మన్‌ను అభినందించారు. అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, ముమ్ముందు నిరుపేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు భాస్కర్, కిషన్, రాజయ్య, నవీన్ కుమార్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రమణారెడ్డి. నాయకులు కొయ్యడ శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాట్ల మురళి, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మూఢనమ్మకాలు నమ్మవద్దు

- ఎస్ఐ యు.భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

మూఢనమ్మకాలు నమ్మవద్దని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ యు. భాస్కర్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్యాల గ్రామంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీస్ కళాబృందంచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని యెడల పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎత్తవద్దని, వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. తమ బ్యాంకు, ఆధార్, పాన్ కార్డు వివరాలు ఎవరికి తెలుపవద్దన్నారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యం ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్ రావు, ఉపసర్పంచ్ లత, ఎంపీటీసీ మిట్టపల్లి సులోచన, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, కళాబృందం సిబ్బంది బాల్ నర్స్, రాజు, తిరుమల,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని సీఎం కేసీఆర్‌లాగా మాట ఇచ్చి తప్పుకోవడం కాదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తుక్కుగూడ సభలో 6 పథకాలకు గ్యారెంటీ స్కీం లక్షలాది మంది సాక్షిగా ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే వెన్నుతిరిగేది ఉండదని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుండాలని ఆకాంక్షతో రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేస్తున్నారని సోనియా గాంధీ తల్లి స్థానంలో ఉండి రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారని, అలాంటి రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అనుకుంటే సీఎం కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ స్కీము పథకాలు ప్రకటిస్తే బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేక మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారన్నారు. సిద్దిపేట పట్టణంలో దళిత బందు, బీసీ బందు కింద మంజూరైన నిధులను కోమటి చెరువుకు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదర్ మధు, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ , సిద్దిపేట మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవపూర్‌కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండలం పరిధిలోని రాఘవపూర్ గ్రామానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాఘవపూర్ గ్రామం నుంచి కామారెడ్డి వెళ్లే బస్సులు ఉన్న ఏ ఒక్క బస్సు గ్రామం వద్ద ఆపకుండా వెళ్తాయన్నారు. చుట్టుపక్కల ఉన్న దాదాపు ఐదు గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులంతా రాఘవపూర్ స్టేజిపై వచ్చి బస్సు ఎక్కి పోతుంటారు. బస్సులు ఆపకుండా వెళ్లడం వల్ల విద్యార్థులు కళాశాలకు సరైన సమయానికి వెళ్లలేకపోతున్నారు దీనివల్ల క్లాసులు మిస్ అవుతున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారన్నారు. కాబట్టి విద్యార్థుల సమయానికి అనుకూలంగా బస్సు ఏర్పాటు చేయాలన్నారు . లేనిపక్షంలో మరిన్ని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్యార వంశి, కమిటీ సభ్యులు శ్రావణ్, శశి, రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి

- రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు



నవతెలంగాణ-రాయపోల్

సాక్షి జర్నలిస్ట్‌పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. బుధవారం రాయపోల్ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ అల్లాదుర్గం సాక్షి జర్నలిస్ట్ వీరేందర్‌పై దాడి చేసిన అల్లాదుర్గం ఎంపిపి అనిల్ రెడ్డి, వారి అనుచరుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు సమాజ చైతన్యం కోసం ఏలాంటి వేతనాలు లేకుండానే నిస్వార్ధంగా, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులని, అలాంటి వారిపై ఇలాంటి దుర్ఘటనలు జరగడం బాధాకరమన్నారు. వార్తలు రాస్తే జీర్ణించుకోలేక దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాస్తావని దుర్భాషలాడి జర్నలిస్ట్ వీరేందర్‌పై దాడి చేసిన ఎంపీపీ అనిల్ రెడ్డి, వారి అనుచరులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు, సలహాదారులు యాదగిరి,సభ్యులు గణేష్, కనకస్వామి పాల్గొన్నారు.

పాత్రికేయులు సమాజానికి కీలకం

- విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలి



నవతెలంగాణ-కోహెడ

సమాజంలో జరుగుతున్న నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయ వృత్తి కీలకమైనదని టీయూడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు డాక్టర్ కోహెడ ప్రసాదరావుశర్మ అన్నారు. బుధవారం మండలంలోని తంగళ్ళపల్లి వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో కోహెడ ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1051/2017 నూతన కార్యవర్గ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా ఆయనతో పాటు టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పున్నం రాజు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డిలు వ్యవహరించారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా గోరీట్యాల లక్ష్మణ్, అధ్యక్షులుగా అర్శనపల్లి ముని, ప్రధాన కార్యదర్శిగా ముల్కల హరీష్, ఉపాధ్యక్షులుగా రాగుల సతీష్, ఎండి సర్వర్, ర్యాకం శ్రీనివాస్, బి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా నరేష్, వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి, వడ్డేపల్లి ప్రశాంత్, కోశాధికారిగా కొంకటి జితేందర్, కార్యవర్గ సభ్యులుగా కత్తి సతీష్, బండి డాబులు, మీర్జాపురం సంపత్ చారి, హేమాంబరచారి, నంగునూరి కిరణ్, సత్యనారాయణ, ఖమ్మం రాకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజం నేటి రోజుల్లో అవసరమని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఐకమత్యంతో సంఘంగా ఏర్పడినప్పుడే సమస్యల పరిష్కారం సులువవుతోందన్నారు. ఐజేయుకు అనుబంధంగా టీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గం జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న రోజులలో మండల కేంద్రంలో కోహెడ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేందుకు సహకరిస్తామన్నారు. కలసికట్టుగా ముందుకు వెళితే ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను సాధించుకోవచ్చునని సూచించారు. ఈ సమావేశంలో లింగం, నాగరాజు, శ్రీరంగం నరసింహమూర్తి, గుర్రాల రాజేందర్‌రెడ్డిలతో పాటు మండలంలో పనిచేస్తున్న 26 మంది జర్నలిస్టులు పాల్గోన్నారు.

కొండపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రమైన కొండపాకలో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 130 మందికి పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్ళ 35 మందిని రిఫర్ చేశారు. డాక్టర్లు సౌమ్య , సుమన, అవినాష్, భషీర్ , శ్రీలత , సుధాకర్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు

- బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో మండల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్తిస్థాయి ఆధార్ సెంటర్ లేకపోవడం వలన మండల ప్రజలు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హుస్నాబాద్, బెజ్జంకి తదితర గ్రామాలకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. అలాగే కోహెడకు ఉన్న ఆధార్ సెంటర్ ఎక్కడికి పంపించారని దీనిపై మండల అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ఆధార్ తప్పని పరిస్థితి అయినందున అది అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలరీత్యా కోహెడలో పూర్తిస్థాయిలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కరెంటు మీటర్ కొత్త కనెక్షన్‌కు బెజ్జంకి పోవాల్సిన పరిస్థితి ఉందని దీనిని తొలగించి కోహెడ సబ్‌స్టేషన్‌లో పొందేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ జగన్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, జిల్లా నాయకుడు పెర్యాల సాగర్ రావు, మండల ఉపాధ్యక్షుడు చేపూరి తిరుపతి, మండల కార్యదర్శులు సామల గిరిధర్, ఖమ్మం సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ సాగర్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు ఉత్తునూరి శ్రీకాంత్, తదితరులున్నారు.

ఢిల్లీకి బయలు దేరిన ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి అన్నారు. దేశ రాజదానిలో జంతరమంతర్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు తరలివెళ్లారు. జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని అన్నారు. ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెబర్తి యాదగిరి, ఒరాకిల్ సాఫ్ట్వేర్, జోగు రవి కుమార్, ఎం జె ఎఫ్ జిల్లా కన్వీనర్ నవజీవన్, తదితరులు ఉన్నారు.

తెలంగాణపై అక్కసు వెళ్ళగక్కుతున్న ప్రధాని మోడీ



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ఏర్పాటుపై పార్లమెంటు సాక్షిగా అక్కసు వెళ్లగక్కుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ఏర్పాటుపై పార్లమెంటు సాక్షిగా అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలను ప్రధాని నరేంద్ర మోడీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ వస్తుందని పగటి కలలు కనవద్దన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రథమ ధ్యేయం



నవతెలంగాణ-నంగునూరు

ప్రజల ఆరోగ్యమే ప్రథమ ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ ఏల లత కృష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిల్, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, వార్డు మెంబర్లు పుట్ట శ్రీదాస్, రాజిరెడ్డి, సంతోష, యాదగిరి, పంచాయతీ కార్యదర్శి గౌస్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, నర్సింలు, చెట్టబోయిన మధు, బీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షులు మాల్యాల నరేష్, కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన చిట్టాపూర్ యూత్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కత్తి కార్తీక గౌడ్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్ పేట్ భూంపల్లి మండలం పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన సాయి కుమార్ గౌడ్, ముఖేష్, ఆదర్శ్, వినయ్ , సాయికుమార్, ప్రణయ్ కుమార్, ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దుబ్బాకలో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి యువత ముందుడాలని కత్తి కార్తీక గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాసరావు, మంచాల మల్లేశం, కిరణ్ యాదవ్, ఎల్లం, ఐరేని సాయితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పంటలపై రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్టి




నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల వారి ఆధ్వర్యంలో వివిధ పంటలపై రైతులతో శాస్త్రవేత్తలు చర్చ గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. పి. రఘు రామి రెడ్డి, సహ సంచాలకులు డా. ఆర్. ఉమా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఇర్కోడు, ఇబ్రహీంపూర్ గ్రామంలోని వరి, మొక్కజొన్న, పత్తి, పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీదేవి మాట్లాడుతూ వరిలో ఎక్కువగా వచ్చే కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) నివారణకు ఎకరాకు కార్టఆఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి పొడి మందును రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. నేల ఆరోగ్యం సంరంక్షించుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులను సాగు చేయాలని దీనితో పాటు పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జయ, రమాదేవి, ఉమారాణి, శ్వేత, పల్లవి, సరిత వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ వచ్చేదాకా జేఏసీకి అండగా ఉంటాం

- విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరెడ్ల రఘుపతి రెడ్డి
- పదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటామని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరెడ్ల రఘుపతి రెడ్డి తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు బుధవారం పదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కూర్చోగా వారికి జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కండువాలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షల నిర్వహణ కోసం విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు రూ. 5116 లను జేఏసీ నాయకులకు అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసం చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించేంతవరకు జేఏసీ నిర్వహిస్తున్న ఉద్యమాలకు అండగా నిలబడి ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తామని తేల్చి చెప్పారు. ఈ దీక్షలో భూషణమైన రాజ మల్లయ్య, మంద మల్లారెడ్డి, పోలోజు వెంకటాద్రి, టిపీ నారాయణ, గుజ్జుల చంద్రమౌళి, బండ సాయిలు, ఎనమల్ల సుదర్శన్, రాపెల్లి సుదర్శన్, జంగని పద్మ, నాగిళ్ల వెంకటరెడ్డి ,పిల్లి చంద్రయ్య, కవ్వం నారాయణరెడ్డి, పోలోజు ఆచారి, గొట్టం కృష్ణారెడ్డి, అల్లం కనకయ్య, కవ్వం వెంకటరెడ్డి, తౌట రామాంజనేయులు, నార్ల లక్ష్మణ్, బింగి యాదగిరి, తదితరులు కూర్చున్నారు. ఈ దీక్షకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, అంబటి, అంజయ్య రాళ్ల బండి నాగరాజు, బోయిని మల్లేశం, బిజ్జ రాము, చందా శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, గూడ రాజిరెడ్డి, బొమ్మగాని అంజయ్య, బండారి సిద్ధయ్య, నర్ర కేశవులు, మద్దతు ప్రకటించారు.

దుబ్బాక ఆస్పత్రిలో మరో అరుదైన ఆపరేషన్

- ఐదున్నర కేజీలపై బ్రాయిడ్ గడ్డ తొలగింపు
- డా. హేమరాజ్ సింగ్






నవతెలంగాణ దుబ్బాక

దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో బుధవారం మరో అరుదైన ఆపరేషన్ చేసి వైద్యులు మహిళ కడుపులో ఉన్న ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించామని డా. హేమరాజ్ సింగ్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళ గత పది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ, దుబ్బాక ఆసుపత్రి డాక్టర్ హేమ్రాజ్ సింగ్‌ను సంప్రదించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బంది ఫైబ్రాయిడ్ గడ్డగా గుర్తించారు. డాక్టర్ హేమ్రాజ్ సింగ్ ఆధ్వర్యంలో మహిళకు ఆపరేషన్ చేసి ఐదు కేజీల 400 గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించారు. మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ హేమ్రాజ్ సింగ్ తెలిపారు. అరుదైన ఆపరేషన్ చేసిన వైద్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

త్వరలోనే ఐఓసి భవనం ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్

అన్ని అంగులతో నూతన సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనంను రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖా మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించుకుంటామని ఎంపీపీ బాలేశం గౌడ్ బుధవారం తెలిపారు. జగదేవపూర్ మండల కేంద్రంలో సుమారుగా రూ. 10 కోట్లు ప్రహరీకి మరికొన్ని నిధులతో ఐ ఓ సి భవన నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతు చివరి దశకు చేరుకున్నాయన్నారు. భవనంలో రంగులు కరెంట్ పనులు భవనం చుట్టు ప్రహరీ నిర్మాణం పనులు నడుస్తున్నాయన్నారు. మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చెస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలేశం గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకే ఒకే చోట అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. మండలాల్లోని ఐటసి నూతన భవనాలను వారం పది రోజుల్లోనే మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకొని ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అమలు కాని పథకాలు



నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎలాంటి పథకాలు అమలు చేయకుండా తెలంగాణలో అమలు చేస్తామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ హెద్దేవా చేశారు. చేర్యాల మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో గ్యారెంటీ అని ప్రవేశపెట్టిన పథకాలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో ఈ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కి ఎందుకు సహకరించడం లేదన్నారు. మోదీ తెలంగాణ విభజనను అవమానించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో అప్పాల కనకయ్య, బాలయ్య, కనకయ్య, రాజు, వెంకటేశం, సోమరాజు పాల్గొన్నారు.

డ్యూటీలో ఉన్న ఆశాకు ఫీట్స్




నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామ ఆశా కార్యకర్త డ్యూటీలో ఉండగానే అస్వస్థకు గురై ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే గమనించిన మిగతా ఆశా కార్యకర్తలు ఆమెను అక్కన్నపేట ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కానీ అక్కడ డాక్టర్, సరైన మందులు అందుబాటులో లేకపోవడంతో అపస్మారక స్థితిలోకి చేరుకుంది. కనీసం గంటకుపైగా ఆస్పత్రిలోనే చికిత్స కోసం ఎదురు చూసింది.చివరికి ఆశా కార్యకర్త కృష్ణవేణి భర్త వచ్చేవరకు ఆమెను అక్కడే ఉంచారు. అప్పటివరకు పట్టించుకున్న నాధుడే లేరు. చివరికి మిగతా ఆశా కార్యకర్తలు ఆమెను ఆటోలో ఎక్కించి హుస్నాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి గ్రామాల్లో సేవలందిస్తున్నామని, మా కష్టాలను గుర్తించే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేత

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన యువతీ, యువకులు 54 మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సు బుధవారం అందజేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సు లెర్నింగ్ ఇప్పించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అందరికి కడుపు నిండా భోజనం పెట్టి ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గోవిందారం రవి, సర్పంచ్ సీత బాలయ్య,నాయకులు కోల్ల శ్రీకాంత్ రెడ్డి,అనురాజుల శ్రీను, జీల హనుమంత్.బుద్ధి శ్రీనివాస్,బీఆర్ఎస్వై అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు జీల శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సుశీపేట న్యూట్రిషన్ కంపెనీ మాకొద్దు



నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండలంలోని నవాబ్ పేట గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న సుశీపేట న్యూట్రిషన్ కంపెనీపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్, రామచంద్రపురం పీసీబీ అధికారులకు పిర్యాదు చేసినట్లు రైతుసమన్వయ సమితి గ్రామకమిటీ అధ్యక్షులు రంగ సురేష్ గౌడ్ , నాయకులు చెరుకుపల్లి నర్సింహారెడ్డి, చింతల మహేష్ బుధవారం తెలిపారు. గతంలో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట శివారులో ఇదే కంపెనీ ఉండగా దానిని అక్కడి గ్రామస్తులు వ్యతిరేకించగా, ఇదే అదునుగా భావించిన కంపెనీ యాజమాన్యం పక్కనే గల నవాబ్ పేట్ శివారులోకి తరలించి గ్రామానికి తీవ్రంగా అన్యాయం చేయాలని అక్రమంగా కంపెనీ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. నవాబ్ పేట్ గ్రామశివారులోని సర్వేనెంబర్ 241,242లలో సుమారు 10ఎకరాలలో ఎలాంటి అనుమతులు లేకుండా సుశీపేట నూట్రి సైన్స్ పేరుతో కంపెనీ నిర్మాణం అన్యాయమని వారన్నారు. కంపెనీ పక్కనే గల సర్వే నెంబర్ 244లో గల సుమారు 5 ఎకరాల అసైండ్ మెంట్ భూమిని కూడ నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ యాజమాన్యం కొనుగోలు చేశారని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులు, పీసీబీ, మైనింగ్, గ్రౌండ్ వాటర్ అధికారులకు కూడ సుశీపేట న్యూట్రిషన్ సైన్స్ కంపెనీపై పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు సురక్షితం



నవతెలంగాణ-రాయపోల్

పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు సురక్షితంగా ఉంటారని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి సిడిపిఓ వెంకట రాజమ్మ, ఎంపీడీవో మునయ్య వైద్యాధికారి మహారాజ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే తరం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలంటే గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం తప్పనిసరిగా అవసరమని గర్భిణులకు పుట్టబోయే బిడ్డ సురక్షితంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్‌లో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషకాహార లోపం లేని గ్రామాల లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, సూపర్వైజర్లు షబానా, డేబోర రాణి, వైద్య సిబ్బంది రాము, బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాస్, ఇప్ప దయాకర్, రాయపోల్, రాంసాగర్ సెక్టార్ల అంగన్వాడి టీచర్లు, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి


- మహిళలకు భద్రత కల్పించాలి
- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశలత
- అక్టోబర్ 5న చలో ఢిల్లీ
- భారీగా మహిళలు తరలి రావాలి



నవతెలంగాణ- సిద్దిపేట

పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాల ని ఐద్వా రాష్ట్ర ఉపాధ్య క్షులు ఆశలత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో జిల్లా కమిటీ సింగిరెడ్డి నవీన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అనేక చోట్ల అత్యాచారాలు జరుగుతుంటే, వాటిని అరికట్టకుండా, కేంద్ర మంత్రులు సైతం నీచపు మా టలు మాట్లాడుతూ మహిళ లను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. భారత మాత ముద్దు బిడ్డలం అని చెప్పుకునే వారు మాతృమూర్తులను అగౌరవ పరచడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఇప్పటికైనా పటిష్టమైన చట్టాలు తెచ్చి, కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు. అలా రక్షణ కల్పించినప్పుడు మాత్రమే స్త్రీలకి మనం ఇచ్చే గౌరవం అని వారన్నారు. అక్టోబర్ 5న చలో ఢిల్లీకి భారీగా మహిళలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా గైడ్ దాసరి కళావతి, జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటీ సభ్యులు కాముని మంజు లత, రాణి, శోభ, శిరీష, నరసమ్మ సమీరా పాల్గొన్నారు.


పెద్దగుండవెల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదేశాల మేరకే బుధవారం ఎంపీటీసీ పరికీ రవిగౌడ్ లబ్దిదారులకు రూ. 36,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో లబ్దిదారులు నిమ్మ అంజలి, మిట్టపల్లి స్వరూప, ఆటకరి బాలరాజుల వెంట కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నిమ్మ సంజీవ రెడ్డి, పోతుగంటి గణేష్ ,సుబ్బగారి నాగరాజు, నిమ్మ కర్ణాకర్ రెడ్డి , ఘణపురం ఆనంద్ , శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, సాయి, ఉన్నారు.

కేసీఆర్, హరీష్ రావుల చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-జగదేవపూర్


ముదిరాజ్ భవనానికి రూ. 15 లక్షలు మంజూరైన సందర్భంగా బుధవారం సీఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు చిత్ర పటాలకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. దౌలాపూర్ గ్రామంలో సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘము మహిళ మండల అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా లబ్ది జరగని కుటుంబం లేదన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, యఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్యస్ గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు, మాజీ ఉప సర్పంచ్ కాదుర్ల రాజు, రాగుల యాదయ్య, బోయిని పుల్లయ్య, అనేమైన సత్యనారాయణ, నాగపూరి నాగులు, రాగుల చంద్రయ్య, యాట మల్లయ్య, పోకల రమేష్,మ్యాడమైన సిద్దులు, అనేమైన రామమ్మ,కాదుర్ల యాదగిరి,బరిగే వీరాస్వామి, కాదుర్ల నర్సింలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ముందుండాలని ముదిరాజ్ కుల పెద్దలు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల టి హెచ్ ఆర్ నగర్ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న ముదిరాజ్ నియోజకవర్గ ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముదిరాజులకు అద్భుతమైన కళ్యాణ మండపాన్ని ఫంక్షన్ హాల్‌ను నిర్మించి ఇచ్చిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మొక్కలు నాటుతున్నామని నాటడంతో పాటు మొక్కలను పరిరక్షించే బాధ్యతను కూడా తీసుకుంటామని ఈ సందర్భంగా ముదిరాజులు తెలిపారు. కార్యక్రమంలో తుపాకుల బాల్ రంగం, యామధర్మ ముదిరాజ్, మిద్దె రవి, మేడికాయల వెంకటేశం, బర్ల మల్లికార్జున్, తన్నీరు శ్రీనివాస్, గట్టు నర్సింలు, బైరి శంకర్, పడిగే ప్రశాంత్, తడకపల్లి వెంకట్, బైరి యాదగిరి, నర్సింలు నంగునూరు, చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, అర్బన్, పట్టణ ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

సీఎం ముందు చూపుతోనే మహిళా బిల్లు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ప్రకటించారని గజ్వేల్ మండలం జడ్పిటిసి పంగా మల్లేశం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా మహిళా బిల్లు కోసం తెలంగాణ ప్రభుత్వంతో పాటు జన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ జంతల మంతర్ వద్దనే ధర్నా చేశారని ఆయన గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందంటే బీఆర్ఎస్ కృషియేనని ఆయన పేర్కొన్నారు.


ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే మహిళా రిజర్వేషన్ బిల్లు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చిందని సిద్ధిపేట జిల్లా భారత జాగృతి అధ్యక్షులు పర్వతనేని శ్రీధర్ రావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కవితను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జాతీయస్థాయిలో పోరాటం చేశారని, అన్ని రాజకీయ పక్షాలను కలిసి బిల్లుకు మద్దతు కూడగట్టిందన్నారు. మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదింప చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష నిర్వహించిన ఘనత కవితకు దక్కిందన్నారు. ఆమె పోరాట ఫలితంగానే కేంద్రంలో కదలిక వచ్చిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల వల్ల వారికి తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు.

బంగారం, వెండి వర్ణం గల పూసలతో గణపతి చిత్రీకరణ



నవతెలంగాణ-గజ్వేల్

వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా గణపతి చిత్రాన్ని వినూతనంగా బంగారం, వెండి వర్ణం గల పూసలను ఉపయోగించి భక్తితో అత్య అద్భుతం గణపతి చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ భగన్నామ స్మరణతో ఇలా భగవంతుని చిత్రాలు చిత్రించడం మరి ఆ చిత్రాలు ఎంతో మంది భక్తులలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. కండ్ల ముందు భగంతుడు చిత్రాన్ని భక్తులు తిలకించి రామకోటి రామరాజును అభినందించారు. ప్రతి వ్యతిలో భక్తి భావన తీసుకు రావడమే గాక ఇలా భగవంతునికి చిత్రాలు కూడా చిత్రించడం ఆయన భక్తికి నిదర్శనమన్నారు.

నేడు విద్య అందని ద్రాక్షగా మారింది

- బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య ఒక అందని ద్రాక్షగా మారిందని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ అన్నారు. బుధవారం బీడీఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రతిభ డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీ యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శిగా డేవిడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాకేష్, చందు, జిల్లా కమిటీ సభ్యులుగా రాజు, రాకేష్, అరవింద్, చింటూ, మధు, భాస్కర్, విజయ్‌ను నియమించారు.

డిగ్రీ అతిథి అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా గుర్తించాలి



నవతెలంగాణ-గజ్వేల్

అతిథి అధ్యాపకుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక గజ్వేల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో అతిథి అధ్యాపకులు అంబేద్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. అతిథి అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు సింగపాక కైలాష్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా గుర్తించాలని సూచించారు. ఎన్నో రోజులుగా శ్రమ దోపిడీకి గురి అయిన ఎవరు పట్టించు కోవడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, శ్రమ దోపిడీ లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు రాజు, శివ శంకర్ బాబు, లావణ్య, రాజశేఖర్, కమలాకర్, వనజ,. శిరీష .. సాయికుమార్ పాల్గొన్నారు.

పాలకమండలి గడువు ముగింపు, సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ పాలకమండలి గడువు బుధవారంతో ముగిసిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఆలూరి బాలాజీ ఆలయ ముఖ మండపంలో చైర్మన్ బిక్షపతితో పాటు పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించి మల్లన్న ప్రతిమలను అందించారు. ఈ పాలకమండలి గత సంవత్సరం సెప్టెంబర్ 20 న 14 మంది సభ్యులుగా ఒక్కరు చైర్మన్ గా 15 మంది ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కొంగరి గిరిధర్, సూటిపల్లి బుచ్చిరెడ్డి, సౌజన్య రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సూపరింటెండెంట్ నీల శేఖర్,అర్చకులు పడిగన్న గారి అంజయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

కేశవాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ బొమ్మగాని రాజేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సతీష్ కుమార్ చొరవతో రూ. 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఉపాధి హామీ నుంచి నిధులు మంజూరు చేయడంపై సర్పంచ్ బొమ్మగాని రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాలలో మాక్ పోలింగ్



నవ తెలంగాణ-టేక్మాల్ : ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ రఘునాథ్ రావు అన్నారు. మంగళవారం టేక్మాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా మాక్ పోలింగ్ నిర్వహించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ రఘునాథ్ రావు, అధ్యాపకులు పరమేశ్వర్ , అనిత అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మాక్ పోల్ ఎలక్షన్లలో విద్యార్థి నాయకులను ఎలక్షన్ల ద్వారా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో నిలబడిన విద్యార్థులలో నిలబడిన విద్యార్థులలో జహంగీర్ (26 ఓట్లతో)ను విజయం వరించింది. రెండవ స్థానంలో ని నోటాకు 15 ఓట్లు వచ్చాయి . నోట కాకుండా గణేష్ 13 ఓట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలీస్వరమ్మ , సంజీవయ్య, బిక్షపతి, మల్లయ్య , రవళి, సందీప్ గౌడ్, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ యూత్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసామని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం నూతనంగా తొగుట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై విచ్చేసిన ఎస్ఐ బి.లింగంను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్,యూత్ అధ్యక్షులు ఎంగిలి నరేందర్, కనికి ప్రవీణ్, అంకుశం, సీనియర్ యువ నాయకుడు ప్రశాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పల్లాను కలిసిన బోయిని శ్రీనివాస్



నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మద్దూరు బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మద్దూరు మండల రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిపారు.

మాజీ ఏంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన ఏంపీటీసి, మాజీ ఏంపీపీ సీనియర్ నాయకురాలు మెరుపుల సరస్వతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మంత్రి హరీష్ రావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఏంపీపీగా, ప్రస్తుత గ్రామ ఏంపీటీసీగా నిరంతరం గ్రామ, మండల అభివృద్ధికై పరితపించే వారని, పార్టీకి, గ్రామానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వీరి వెంట సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడు, సర్పంచ్ రగోతం రెడ్డి, ఉప సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పాతూరులో 10 పాడి ఆవులు మృతి

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని పాతూరు గ్రామంలో గత వారం రోజులుగా పాడి ఆవులు అనారోగ్యంతో మృతిచెందుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం నాటికి పలువురు రైతులకు చెందిన 10 పాడి ఆవులు మృతిచెందాయి. గ్రామానికి చెందిన దేవిని కృష్ణవి (3),దేవిని శ్రీనువి (3),దేవిని చంద్రయ్యవి (2),కొక్కోండ మహేష్ ది (1), కొక్కోండ శ్రీనుది (1),మొత్తం 10 పాడి ఆవులు మృతిచెందాయి.ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ పది రోజుల క్రితం గాలి కుంటి వ్యాది సోకినట్లు రైతులు బావిస్తున్నారు.మొదటిగా ఈ వ్యాదిని రైతులు గుర్తించ లేదు. గత వారం రోజులుగా పశువులు మృత్యువాత పడుతుండటంతో అందోళన చెంది మండల పశు వైద్యాధికారిని సంప్రందిచారు.మండల పశు వైద్యాదికారి డా.ఎం.రమేష్ గ్రామానికి చేరుకుని అనారోగ్యంతో ఉన్న పశువులను పరీక్షించి, పశువులకు గాలి కుంటు వ్యాది సోకినంట్లు తెలిపారు.మరికొన్ని పశువుల రక్త నమూనాల సేకరించి ల్యాబ్ కు పంపారు. విషయమై డా.రమేష్ ను అడిగగా పశువులకు గాలి కుంటు వ్యాది సోకిందని,సోకిన పశువులకు సరైన సమయంలో పరిశుభ్రత, నీరు,ఆహారం అందకపోవడంతో నష్టం జరిగిందన్నారు. గాలికుంటు వ్యాది సోకిన పశువులకు మందులు అందిస్తూ, నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. రైతులు ఎప్పటికప్పుడు తమను సంప్రదించాలని కోరారు.

మండల అభివృద్ధికి రూ.4.5 కోట్లు మంజూరు



ఎంపీపీ తాండ పాండు గౌడ్

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని గ్రామాలకు గాను పలు కొత్త అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల కోసం 4.5 కోట్లు మంజూరైనట్లు మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ తెలిపారు. బుధవారం మర్కుక్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో డ్రైనేజీలు కమ్యూనిటీ భవనాల కోసం 10 గ్రామాలలో నిధులు మంజూరు కాగా, 7 గ్రామాలలో పెండింగ్ పనుల కోసం నిధులు మంజూరయ్యాయన్నారు. నరసన్నపేట గ్రామంలో డ్రైనేజీ కోసం నిర్మాణం కోసం 30 లక్షలు, గణేష్ పల్లి లో బీసీ కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ భవనం, డ్రైనేజీ నిర్మాణానికి 65 లక్షలు, ఎర్రవల్లిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షలు, కర్కపట్లలో బీసీ కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ నిర్మాణానికి 35 లక్షలు, కాశిరెడ్డిపల్లి గ్రామంలో మున్నూరు కాపు భవనం, డ్రైనేజీ నిర్మాణానికి 35 లక్షలు, పాములపర్తి లో గౌడ భవనం, డ్రైనేజీ నిర్మాణానికి 55 లక్షలు, ఇప్పలగూడెం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి 30 లక్షలు, పాతూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం, డ్రైనేజీ నిర్మాణానికి 33 లక్షలు, భవానందపూర్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి 30 లక్షలు, వరదరాజ్ పూర్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి 35 లక్షలు మంజూరయ్యాయని ఎంపీపీ పాండు గౌడ్ తెలిపారు. అలాగే గతంలో పనులు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి ఏడు గ్రామాలలో రూ.69 లక్షలు మంజూరయ్యాయన్నారు. దామరకుంటలో మహిళా సమైక్య భవన్ కు రెండున్నర లక్షలు, కర్కపట్లలో గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, పాములపర్తి లో గ్రామపంచాయతీ భవనానికి 15 లక్షలు, శివార్ వెంకటాపూర్ లో గ్రామపంచాయతీ భవనానికి 15 లక్షలు, అంగడికిష్టాపూర్ లో గ్రామపంచాయతీ బతనానికి 4 లక్షలు, ఇప్పల గూడెంలో గ్రామపంచాయతీ భవనానికి రెండున్నర లక్షలు, శివార్ వెంకతపూర్ గ్రామంలో పాఠశాలలోని 4 అదనపు తరగతి గదుల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూ అయినట్లు ఎంపిపి పాండు గౌడ్ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణ యాదవ్,లక్ష్మీనర్సమ్మతుమ్మ ధనలక్ష్మి, సర్పంచులు ఆశోక్, నర్సింలు, భాగ్య, మంజుల,గాయత్రి, ప్రసన్నతదితరులున్నారు.

కల్లుగీత కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయాలి



జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ పిలుపు

నవతెలంగాణ-మునిపల్లి

హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద రేపు (శనివారం) నిర్వహించనున్న కల్లుగీత కార్మిక సంఘం మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోతున్నారని.. ఎంతోమందికి కాళ్ళు చేతులు విరగడం, నడుం పడిపోవడం జరుగుతుందన్నారు. ప్రతీ రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారన్నారు. కాబట్టి ఈ ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023- 24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధనకు రేపు ఇంది రాపార్కు వద్ద మహాధర్నాను చేపడుతున్నామన్నారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండలాధ్యక్షులు నాగరాజు గౌడ్, నాయకులు నరేష్ గౌడ్, అశోక్ గౌడ్, చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ- కొమురవెల్లి : ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేదలకు ఆర్థిక సాయం అందుతుందని బిఆర్ఎస్ నాయకులు తలారి కిషన్ అన్నారు. బుధవారం మర్రి ముచ్చాలలో సీఎం సహాయ నిధి చెక్కులు బాధితులకు అందించారు. చిలుక గోపికి రూ.14500లు, తలారి లచ్చవ్వకు రూ.13500, వడ్లకొండ రమేష్ రూ.12 వేల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడిగం వంశీ, తలారి ప్రదీప్, బోడిగం రఘు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్ : సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన బీమరి ధశరథ కూతురు అనూషకు రూ. 48 వేల సిఎంసహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, నాయకులు జయరాం,సురేష్, యాదగిరి,లక్ష్మణ్, నరేందర్, ఈశ్వర్,కిష్టయ్య, శరత్,గంగాదర్, తరులున్నారు.

చంద్రబాబు అరెస్టు అన్యాయం

నవతెలంగాణ-నిజాంపేట : స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజా స్వామీకమని మెదక్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆయన ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం సరికాదన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త అని జన్మభూమికి రథసారథి అని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎందరో మన్ననలు పొందారున్నారు. ఐక్యరాజ్యసమితి నుంచి కోఫీ అన్నన్, ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ అతిరథ మహారథులను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించిన మహా రాజకీయ కోవిదుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని జోష్యం చెప్పారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జడ్పిటిసి

నవతెలంగాణ-నిజాంపేట : మండలం చల్మెడ గ్రామంలో గుండె పోటు రావడంతో నాల%శీ% సిద్దేశ్వరి బుధవారం మరణించిన విషయం తెలుసుకొని బిజెపి నాయకులు నిజాంపేట మండల జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ రూ.5000ల ఆర్థిక సహాయాన్ని బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్యకర్తలు అనుచరుల ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలం సిద్దేశ్వరి ఆర్థిక స్థితిగతులు బాగాలేక పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం గ్రామంలో పూర్తి చేసిన ఇళ్లను అర్హులకు ఇవ్వకపోవడం వల్ల సిద్దేశ్వరి బావగారి పూరిగుడిసె ముందు పార్థివదేహాన్ని ఉంచడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిద్దేశ్వరి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి తక్షణ సాయం కింద రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో పూర్తయిన అన్ని డబుల్ బెడ్ రూమ్ లు అర్హులందరికీ ఇవ్వాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రామాయంపేట మాజీ కో-ఆపరేటివ్ చైర్మన్ దేశెట్టి లింగం, గరుగుల శ్రీనివాస్ జి పి స్వామి బూత్ అధ్యక్షులు ప్రమోదు, సందీప్, వార్డ్ మెంబర్ బొమ్మన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నాలం కృష్ణ గౌడ్, నాళం స్వామి గౌడ్, సుధాకర్ గౌడ్, కనకరాజు బొమ్మన ,మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ

నవ తెలంగాణ-నర్సాపూర్ : మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన మూడు బాధిత కుటుంబాలను శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. శివంపేట గ్రామానికి చెందిన ముయ్యడి మహేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా బాధితుడిని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన చాకలి నారాయణ కు కంటి ఆపరేషన్ కావడంతో నారాయణను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా శివంపేట పాలకమండలి సభ్యురాలు బిజిలిపురం శోభ కృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమెను పరామర్శించి జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, నాయకులు లక్ష్మి నరసయ్య ,కొండల్, సంతు, సింహం ,కమలయ్య లక్ష్మీనారాయణ ,కృష్ణ ,అశోక్ ,త్రినేష్ గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

నవ తెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలకు నాయకులకు ఆత్మీయ బంధువులు పద్మశాలీలకు, బీసీ సామాజిక వర్గాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన జన్మదిన సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, బీసీ ఐక్యవేదిక నాయకులు గజ్వేల్‌కు తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా బీసీ ఐక్యవేదిక ముందుకు వెళుతుందన్నారు. ఏ పార్టీ కూడా వ్యతిరేకం కాదన్నారు. జన్మదిన వేడుకలకు అన్ని సామాజిక వర్గాలు అన్ని పార్టీల నాయకులు వచ్చి ఆశీర్వదం ఇచ్చారన్నారు. ఆత్మీయ అభిమానం మరువలేనన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట : మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పులిగారి లక్ష్మణ్ మాతృమూర్తి నర్సమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలుతో కలిసి మృతదేహాన్ని దర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌ను ఓదార్చి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో రైతుబంధు కమిటీ మండల సభ్యులు డబ్బికారి పెంటోజీ,గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ల పర్శరాములు,నాయకులు పాత్కుల బాలయ్య,ఎర్రోళ్ల చంద్రం, బెజ్జనమైన శ్రీనివాస్, డా. కుమార్,నర్సింలు, సుతారి రాంబాబు ఉన్నారు.

మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌కు పరామర్శ

మండలంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామం లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్ తండ్రి బాలకిష్టయ్య సోమవారం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు.పరామర్శించిన వారిలో రైతుబంధు మండ ల కమిటీ సభ్యులు డబ్బికారి పెంటోజీ, రాంపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగిడి భిక్షపతి, నాయకులు డీలర్ మల్లేశం, నాగరాజు, వెంకటేష్, పోచయ్య, అంకుశం, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కొంతం పెద్ద పోశమ్మ(62) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. బుధవారం మర్కుక్ జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్‌లు, వేర్వేరుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,నాయకులు తదితరులున్నారు.

కేసీఆర్ ముందు చూపుతోనే మహిళా బిల్లు

నవ తెలంగాణ-టేక్మాల్

సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే మహిళా బిల్లును అని మండల పరిషత్ అధ్యక్షురాలు చింత స్వప్న రవి అన్నారు. మంగళవారం టేక్మాల్‌లో స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. మహిళలకు 33% రిజర్వ్ కల్పించాలని మొదటి నుంచి పోరాటం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఆమె గుర్తు చేశారు. గతంలో కవిత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ వద్ద మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం అన్ని పార్టీలను కలిసి తమ అభిప్రాయాలను సేకరించి బిల్లును పాస్ చేయడం కోసం ప్రయత్నాలు తీవ్రంగా చేశారన్నారు. బీఆర్ఎస్ ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు.